# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 15-10-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 68 పేజీలు:4 వెల: రూ.1/-


## మరిన్ని సర్జికల్ స్ట్రైక్స్ తప్పవు.. పాకిస్థాన్‌కు అమిత్ షా వార్నింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: పాకిస్థాన్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్ షా గట్టి వార్నింగ్ ఇచ్చారు. అతిక్రమణకు పాల్పడితే మరిన్ని సర్జికల్ స్ట్రైక్స్ తప్పవన్నారు. దాడులను ఏమాత్రం సహించబోమని సర్జికల్ స్ట్రైక్స్ నిరూపించాయి. మీరు ఇలాగే అతిక్రమణకు పాల్పడితే మరిన్ని స్ట్రైక్స్ తప్పవు అని అమిత్ షా హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ రక్షణ మంత్రి మనోహర్ పారికర్ తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం ఈ సర్జికల్ స్ట్రైక్. ఇండియా సరిహద్దులను ఎవరూ చెరిపే ప్రయత్నం చేయకూడదన్న గట్టి సందేశం దీని ద్వారా వెళ్లింది. ఒకప్పుడు చర్చలు జరిగేవి. కానీ ఇప్పుడు దెబ్బకు దెబ్బ కొట్టే సమయం అని అమిత్ షా అన్నారు. గోవాలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేయడానికి వెళ్లిన అమిత్ షా ఈ కీలకమైన వ్యాఖ్యలు చేశారు.

## రాష్ట్ర ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు: మంత్రి సబితా రెడ్డి

హైదరాబాద్ , అక్టోబర్ 14: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు ప్రతీకైనా బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలందరు కుటుంబ సభ్యులు, ఆత్మీయుల మధ్య సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అలాంటి సంస్కృతి మన తెలంగాణలో మాత్రమే ఉందన్నారు.

మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటిచెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. ఈ తొమ్మిది రోజులపాటు తీరొక్క పువ్వుతో బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకుని, కోరుకున్న కోరికలు నెరవేరాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తూ రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. ఈ పండుగను ప్రజలందరు వేడుకగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకున్నారు. కరోనా నుంచి ప్రలందరిని కాపాడాలని వేడుకుందామని, అందరికి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గొప్పగా తెలంగాణ ప్రభుత్వ పరిపాలన : మంత్రి కేటీఆర్

హైదరాబాద్ , అక్టోబర్ 14:ఈ నెల 25న హైటెక్స్‌లో జరగనున్న టీఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. అనంతరం మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. అనేక సవాళ్లను ఎదుర్కొని తెలంగాణ సాధించుకున్నాము అని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామన్నారు. తమ పార్టీ విధానాలను, పరిపాలనను మెచ్చి ప్రజలు మరోసారి ఆశీర్వదించారు అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ పరిపాలన గొప్పగా సాగుతుందని, అపూర్వమైన విధానాలతో, పాలసీలతో దేశంతో పాటు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలను, కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుంటున్నారు. రైతుబంధు, మిషన్ భగీరథ పథకాన్ని స్ఫూర్తిగా తీసుకొని పీఎం కిసాన్, జల్ జీవన్ మిషన్‌ను కేంద్రం ప్రారంభించిందని తెలిపారు. టీఎస్ ఐపాస్ వంటి అనుమతుల విధానాన్ని కూడా కేంద్రం త్వరలో తీసుకురాబోతున్నదని కేటీఆర్ పేర్కొన్నారు. ఒకప్పుడు బెంగాల్ చేసే పనిని రేపు భారత్ చేస్తుంది అనే నినాదం ఉండేది? కానీ ఇప్పుడు తెలంగాణ ఏం చేస్తుందో.. రేపు భారత్ అదే చేస్తుంది అన్నట్లుగా మారిందన్నారు.

25న జరిగే పార్టీ జనరల్ బాడీ మీటింగ్‌లో పార్టీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది. ఈ కార్యక్రమానికి వచ్చే పార్టీ ప్రతినిధులతో పాటు.. మొత్తం సమావేశం సజావుగా సాగేలా అనేక ఏర్పాట్లను చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సభ నిర్వహణ, దానికి సంబంధించిన ఏర్పాట్లను, కార్యక్రమాలను సమన్వయం చేసుకునేందుకు పాటు ఇతర కమిటీలను కేటీఆర్ పార్టీ తరపున పలు కమిటీలను కేటీఆర్ వెల్లడించారు. ఈ సమావేశానికి వచ్చే ప్రకటించారు. ప్రతినిధులకు పార్టీ తరఫున గుర్తింపు

ఆహ్వాన కమిటీ, సభా వేదిక ప్రాంగణం, కార్డులను అందిస్తామన్నారు. పార్టీ నగర అలంకరణ, ప్రతినిధుల నమోదు ఆహ్వానించిన వారు మాత్రమే ఈ వాలంటీర్ల కమిటీ, పార్కింగ్, భోజన కమిటీ, సమావేశానికి హాజరు కావాల్సి ఉంటుంది తీర్మానాల కమిటీ, మీడియా కమిటీలతో అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## సాయిబాబా ఆలయంలో స్వర్ణ సింహాసనాన్ని ఆవిష్కరించిన : మంత్రి సత్యవతి

హైదరాబాద్ , అక్టోబర్ 14: తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సాయిబాబా ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి. అనుకున్న పనులన్నీ దిగ్విజయంగా జరిగేలా విజయదశమిని జరుపుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆకాంక్షించారు.

ఉప్పల్ చిలుక నగర్‌లో గల సాయిబాబా దేవాలయంలో స్వర్ణ సింహాసనాన్ని గురువారం స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డితో కలిసి మంత్రి ఆవిష్కరించారు. స్వామివారికి దాదాపు 80 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన బంగారు సింహాసనాన్ని ఆవిష్కరించడం నిజంగా అదృష్టమన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు తమ ఇంటి పనికంటే ఎక్కువగా భావించి చేయడం వల్లే అతి తక్కువ సమయంలో స్వామివారికి ఈ సింహాసనం తయారైంద న్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గీతా ప్రవీణ్ విజయం కోసం స్వామివారి ఆశీస్సులు తీసుకునే ప్రచారం ప్రారంభించామని, విజయం పొందామన్నారు. ఎంపీ సంతోష్ కుమార్‌చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ దేవాలయ ప్రాంగణంలో జమ్మి మొక్కను నాటారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, సభ్యులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## అయోధ్యలో కాల్పులు.. ఒకరి మృతి, ఇద్దరు బాలికలకు గాయాలు

లక్నో, అక్టోబర్ 14:: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఒక వ్యక్తి మరణించగా, ఇద్దరు బాలికలు గాయపడ్డారు. అయోధ్యలోని కోర్ఖానా ప్రాంతంలో ఏర్పాటు చేసిన దుర్గా పూజ మండపం వద్దకు బుధవారం రాత్రి నలుగురు వ్యక్తులు వాహనాల్లో వచ్చారు. పూజ మండపం వద్ద ఉన్న ఒక వ్యక్తిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో అతడు మరణించగా, ఆయన కుటుంబానికి చెందిన ఇద్దరు బాలికలు గాయపడ్డారు. తొలుత వారిని అయోధ్య జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం లక్నో ఆసుపత్రికి తరలించారు.

కాల్పులు జరిపిన నలుగురిలో ఒకరిని అరెస్ట్ చేసినట్లు అయోధ్య పోలీసులు తెలిపారు. నిందితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగతా ముగ్గురిని పట్టుకునేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఎస్‌పీ శైలేష్ పాండే చెప్పారు. దుర్గా పూజ నేపథ్యంలో ఈ కాల్పుల ఘటన జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తా కథనాలను ఆయన ఖండించారు. వ్యక్తిగత వివాదం వల్ల ఈ ఘటన జరిగిందని, కారణం ఏమిటన్నది తెలుసుకుంటున్నామని వివరించారు.

## తైవాన్‌లో భారీ అగ్నిప్రమాదం.. 46 మంది మృతి

తైవాన్,అక్టోబర్ 14: తైవాన్‌లో గురువారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. 13 అంతస్తుల నివాస సముదాయంలో తెల్లవారుజామున 3 గంటలకు మంటలు చెలరేగాయి. ఈ అగ్నికీలల్లో 46 మంది చిక్కుకొని ప్రాణాలు కోల్పోగా, మరో 55 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో 14 మంది పరిస్థితి విషమంగా ఉంది. నివాస సముదాయంలో చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది అదుపు చేశారు.

అయితే భవన శిథిలాల్లో చిక్కుకున్న వారి కోసం ఫైర్ సిబ్బంది సహాయక చర్యలను ముమ్మరం చేసింది. భవనంలోని కింది అంతస్తుల్లో మంటలు చెలరేగినట్లు ఫైర్ సిబ్బంది పేర్కొన్నది. 40 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనంలోని పైఅంతస్తుల్లో కుటుంబాలు బస చేస్తుండగా, కింది అంతస్తుల్లో దుకాణ సముదాయాలు ఉన్నాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఐర్లాండ్‌లో ఘనంగా తెలంగాణ ఎన్నారైల బతుకమ్మ వేడుకలు

ఐర్లాండ్, అక్టోబర్ 14:: ఐర్లాండ్‌లోని తెలంగాణ ఎన్నారైలు (ఏవత్రీజీనిణజీనితిబివబ ఞాట ఎతీవత్రీజీనిట) బతుకమ్మ వేడుకలను సంబురంగా నిర్వహించారు. డబ్లిన్‌లో 30 మంది వలంటీర్స్ కలిసి ఈ బతుకమ్మ పండుగని కన్నుల పండగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రాంతాలకు అతీతంగా సుమారు 250 మంది హాజరయ్యారు. ఆడబిడ్డలు బతుకమ్మ, దాండియా ఆటలతో తెలంగాణ పూల పండుగను సంబురంగా జరుపుకున్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఇక్కడి పిల్లలకి తెలియచేయాలని లక్ష్యంతో Telanganites Of Ireland వారు ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారు. బతుకమ్మలను పేర్చి ప్రతి ఆడపడుచులకు నిర్వాహకులు బహుమతులు ప్రధానం చేసారు.


సాధన సాహితీ స్రవంతి
భారత్ వికాస్ పరిషత్, రసవాహిని
సాహితీ రస స్రవంతి సంయుక్తాధ్వర్యంలో

64
పద్యమాత, "పద్యభాషి"
డా॥ రాధశ్రీ
వ పుట్టిన రోజు సందర్భంగా

"పద్యాల తోమాల"

(ఉదయం 9 గం॥ నుండి సాయంత్రం 6 గం॥వరకు నిర్వహించు పద్యధారణ కార్యక్రమం)

తేది : 17-10-2021 ఆదివారం ఉ॥9 నుండి సా॥ 6 వరకు
వేదిక :భారత్ వికాస్ పరిషత్, సత్సంగ్ హాల్, రామాలయం వద్ద, (నాగార్జున మోడల్ స్కూల్, కూకట్‌పల్లి, హైదరాబాద్

ప్రారంభ సభ : ఉదయం 9-00 గం॥లకు

ముఖ్య అతిథి : ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి గారు
విశ్రాంతాచార్యులు, ఉస్మానియా యూనివర్సిటీ

సభాధ్యక్షులు : జస్టిస్ నేరెళ్ల మాల్యాద్రి గారు
విశ్రాంత న్యాయమూర్తులు

ప్రారంభకులు : ఆచార్య శరత్ జ్యోత్స్నారాణి గారు
విశ్రాంత డీన్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం

గం॥ 9.30 - 11.30 : ఇతిహాస పురాణ వేదిక
గం॥ 11.30 - 1.30 : ప్రబంధ కావ్య వేదిక
గం॥ 2.30 - 4.30 : శతక వాఙ్మయ వేదిక
గం॥ 4.00 - 6.00 : ఆధునిక కవన వేదిక

రాత్రి 6-00 గంటలకు విజయోత్సవ సభ

ప్రారంభకులు : శ్రీ సి.హెచ్. హనుమంతరావు గారు
ఛైర్మన్, వివేకానంద సేవా సమితి

ముఖ్య అతిథి : శ్రీ బైస దేవదాసు గారు
'నేటి నిజం' పత్రిక సంపాదకులు

సత్కారకర్త : శ్రీ అశ్విని సుబ్బారావు గారు
అశ్విని సంస్థల అధినేత

సభాధ్యక్షులు : డా॥ టి. గౌరీశంకర్ గారు
విశ్రాంత రిజిస్ట్రార్, తెలుగు విశ్వవిద్యాలయం

విశిష్ట అతిథి : డా॥ ప్రొద్దుటూరు ఎల్లారెడ్డి గారు
విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రముఖ సాహితీవేత్త

ఆత్మీయ అతిథులు : శ్రీ సి.హెచ్. ప్రకాష్ గారు
అధ్యక్షులు, భారత్ వికాస్ పరిషత్

శ్రీ కె.సి.పి. గుప్త గారు
అధ్యక్షులు, సాహితీ రస స్రవంతి

పద్మాభిమానులందరికి ఇదే మా ఆహ్వానం

శంభుని కుమార్
ప్రధాన కార్యదర్శి
సాధన సాహితీ స్రవంతి

పి. నరేంద్రకృష్ణ
ప్రధాన కార్యదర్శి
భారత వికాస్ పరిషత్ (తెలంగాణ)

సాధన సరసింహాచార్య
అధ్యక్షులు
సాధన సాహితీ స్రవంతి


## ఏపీలో కొత్తగా 540 కరోనా కేసులు

అమరావతి, అక్టోబర్ 14:ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 540 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల్లో 540 కరోనా కేసులతోపాటు 10 కరోనా మరణాలు కూడా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

అలాగే కొత్తగా కరోనా నుంచి 557 మంది కోలుకున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6,588 యాక్టివ్ కరోనా కేసులు ఉన్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. గడిచిన 24 గంటల్లో మొత్తం 40,350 మందికి కరోనా పరీక్షలు నిర్వహించినట్లు ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొన్నారు.

## అక్టోబర్ 2న ఖాదీ అమ్మకాలకు గొప్ప తోడ్పాటును అందించిన గుజరాత్

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మహాత్మా గాంధీ జన్మదినమైన అక్టోబరు 2వ తేదీన మహాత్ముడి స్వస్థలమైన గుజరాత్‌లో భారీగా ఖాదీ ఉత్పత్తుల విక్రయం నమోదయింది. ఈ సంవత్సరం అక్టోబర్ 2న మొత్తం గుజరాత్‌లో ఉన్న 311 ఖాదీ ఇండియా అవుట్‌లెట్‌లలో రూ. 3.25 కోట్ల మేర ఖాదీ ఉత్పత్తుల అమ్మకాలు నమోదయ్యాయి. 2020 అక్టోబర్ 2న రాష్ట్రంలో ఖాదీ స్థూల విక్రయాలు రూ.2.92 కోట్లుగా నిలిచాయి. దీంతో పోలిస్తే ఈ సంవత్సరం గుజరాత్‌లో ఖాదీ అమ్మకాలు రూ. 33.12 లక్షల ( 11.32%) మేర పెరిగింది. కొన్ని నెలల క్రితం గుజరాత్‌ను తీవ్రంగా ప్రభావితం చేసిన కోవిడ్ -19 మహమ్మారి రెండవ దశ వ్యాప్తి తర్వాత నెలకొన్న పరిస్థితులలోనూ ఈ సంవత్సరం అక్టోబరు 2వ తేదీన అమ్మకాల సంఖ్య గణనీయంగా పెరగడం విశేషం. ఖాదీ విక్రయాలకు ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందించడానికి, కేవీఐసీ "అజాదీ కా అమృత్ మహోత్సవ్" లో భాగంగా అహ్మదాబాద్, వడోదర, సూరత్ మరియు రాజ్‌కోట్ రైల్వే స్టేషన్లలో ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ అవుట్‌లెట్ లను ఏర్పాటు చేసింది, ఈ కేంద్రాలలో ఖాదీ అమ్మకాలు రూ .5.14 లక్షలుగా నమోదైంది. దీనికి తోడు కేవీఐసీ అహ్మదాబాద్‌లోని సబర్మతి రివర్‌ఫ్రంట్, ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ మరియు జీఎస్‌టీ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేక ఖాదీ ఎగ్జిబిషన్‌లను నిర్వహించింది. ఇక్కడ వరుసగా రూ .3.94 లక్షలు, రూ .6.42 లక్షలు మరియు రూ. 2.25 లక్షల విలువైన ఖాదీ ఉత్పత్తులు విక్రయించబడ్డాయి. ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రోత్సహించాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ తరచుగా విజ్ఞప్తి చేయడం మరియు గుజరాత్‌లో ఎక్కువ మంది ప్రజలు ఖదీని ప్రోత్సహించడం కూడా ఈ ఏడాది భారీగా అమ్మకాలు పెరిగేందుకు కారణమని కేవీఐసీ ఛైర్మన్ శ్రీ వినై కుమార్ సక్సేనా అన్నారు. సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ అత్యున్నత నాణ్యత ప్రమాణాలను కొనసాగిస్తూ, పెద్ద వినియోగదారుల సంఖ్యను పెంచడానికి గాను కేవీఐసీ నిరంతరం కొత్త ఉత్పత్తులను జోడిస్తోందని ఆయన వివరించారు.

## సీఎం కేసీఆర్ సహకారంతో తెలంగాణ తిరుమల ఆలయం అభివృద్ధి

బీర్కూర్, అక్టోబర్ 14:: ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మండలంలోని తెలంగాణ తిరుమల దేవస్థానాన్ని అభివృద్ధి పరుస్తున్నానని శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలోని శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీవారు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధిలో భాగంగా నిర్మిస్తున్న కాటేజీలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..ఆలయ అభివృద్ధిలో భాగంగా నిర్మించిన గాలి గోపురాలు, యాగశాల, కాటేజీలు చాలా అందంగా కనబడుతున్నాయన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రానున్న బ్రహ్మోత్సవాల నాటికి ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ద్రోణవల్లి సతీశ్, మద్దినేని నాగేశ్వర్‌రావు, సర్సరాజు, రాంబాబు, మురళి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సౌరాష్ట్ర పటేల్ సేవా సమాజ్ సూరత్ లో నిర్మించిన హాస్టల్ ఫేజ్-1 కు అక్టోబర్ 15 న భూమి పూజ

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:సౌరాష్ట్ర పటేల్ సేవా సమాజ్ సూరత్ లో నిర్మించిన హాస్టల్ ఫేజ్-1 (బాలుర వసతి గృహం) తాలూకు భూమి పూజ కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అక్టోబర్ 15 న ఉదయం 11:00 గంటల కు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా నిర్వహించనున్నారు. ఈ హాస్టల్ భవనం లో సుమారు 1500 మంది విద్యార్థుల కు బస చేయడానికి తగిన సౌకర్యాలు ఉన్నాయి. ఈ హాస్టల్ భవనం లో ఒక సభాభవనం తో పాటు విద్యార్థుల కోసమే ఏర్పాటు చేసిన ఒక గ్రంథాలయం కూడా ఉంది. సుమారు 500 మంది బాలికల కోసం హాస్టల్ ఫేజ్-2 నిర్మాణ పనులు రాబోయే సంవత్సరం లో ఆరంభం కానున్నాయిఇది 1983వ సంవత్సరం లో ఏర్పాటు చేసిన ఒక నమోదిత ట్రస్టు. సమాజం లోని బలహీన వర్గాల లో విద్య పరమైనటువంటి మరియు సామాజిక పరమైనటువంటి పరివర్తన కు దోహద పడడం దీని ప్రధానోద్దేశ్యం గా ఉంది. ఇది విద్యార్థుల ను వివిధ పోటీ పరీక్ష ల కోసం సన్నద్ధం చేయడం లో సహాయకారి గా ఉండటమే కాకుండా వారికి నవ పారిశ్రామికత్వం, ఇంకా నైపుణ్య అభివృద్ధి లకు సంబంధించిన ఒక వేదిక ను కూడా సమకూర్చుతుంది. గుజరాత్ ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమం లో పాలుపంచుకోనున్నారు.

## పండుగ పూట విషాదం..చెరువులో పడి తల్లీకూతుళ్లు మృతి

సిద్దిపేట, అక్టోబర్ 14 : జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. బతుకమ్మ పండగకు సంతోషంగా పిల్లలతో కలిసి పుట్టింటికి వచ్చిన..తల్లీకూతుళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లారు. ఈ హృదయవిదారక సంఘటన దుబ్బాక మండలం ఎనగుర్తిలో చోటుచేసుకుంది.

గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు..దుబ్బాక మండలం ఎనగుర్తి గ్రామానికి చెందిన ఎనగుర్తి భారతమ్మ ,మల్లయ్య దంపతుల చిన్న కూతురు రోజాకు పదేండ్ల కిందట మిరుదొడ్డి మండలం వీరారెడ్డిపల్లికి చెందిన చెప్యాల నరేష్‌తో వివాహం జరిగింది. వీరికి రేష్మిక, చైత్ర ఇద్దరు కూతుళ్లున్నారు.

ఈ క్రమంలో బతుకమ్మ పండుగ సందర్భంగా.. రోజా తన ఇద్దరు కూతుళ్లతో కలిసి పుట్టింటికి వచ్చింది. గురువారం ఉదయం స్థానిక బండకుంట చెరువు వద్దకు బట్టలు ఉతికేందుకు రోజా తన కూతుళ్లను వెంట తీసుకెళ్లింది.

చెరువు గట్టుపై తన కూతుళ్లను ఆడుకోమ్మని చెప్పి రోజా చెరువులో బట్టలు ఉతికేందుకు దిగింది. ఈ క్రమంలో రోజా చిన్న కూతురు చైత్ర(4) గట్టుపై నుంచి జారీ చెరువులో పడిపోయింది. పెద్ద కూతురు రేష్మిక కేకలు వేయటంతో గమణించిన రోజా చైత్రను కాపాడేందుకు వెళ్లి నీళ్లోమునిగింది.

చెరువులో నుంచి తల్లి, చెల్లి బయటకు రాకపోవటంతో రేష్మిక ఏడుస్తూ..అమ్మమ్మ ఇంటికి వెళ్లి సమాచారం అందించింది. వారితో పాటు చుట్టుపక్కల వారు చెరువు వద్దకు వెళ్లారు. గజ ఈతగాళ్ల సహాయంతో తల్లీకూతుళ్ల (రోజా, చైత్రల) మృతదేహాలను బయటకు తీశారు. పండగకు సంతోషంగా వచ్చిన కూతురు, మనువరాలు తిరిగిరాని లోకాలకు వెళ్లటం పట్ల రోజా తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు భూంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాలను పోస్టుమార్టం కోసం దుబ్బాక సర్కారు దవాకాణకు తరలించారు.



# చేతుల శుభ్రతతో కోవిడ్-19 కోరలు విరుద్ధాం

**(15 అక్టోబర్ "ప్రపంచ చేతి శుభ్రత దినం"సందర్భంగా)**

అనేక వ్యాధులు త్రాగే నీటి శుద్ధత, పీల్చే గాలి నాణ్యత మరియు చేతుల పరిశుభ్రతల మీదనే ఆధారపడి ఉంటాయి. ప్రస్తుతం 40 శాతం ప్రపంచ జనాభా చేతి శుభ్రతకు దూరంగా ఉంటూ అనేక నివారించగల వ్యాధులను కొని తెచ్చుకుంటున్నారని తేలింది. చేతుల పరిశుభ్రతతో ముగ్గురిలో ఒకరిని డయేరియా మరియు ఐదుగురిలో ఒకరిని శ్వాస సంబంధ వ్యాధులను అరికట్టవచ్చని నిపుణులు అంటున్నారు. చేతి శుభ్రతతో 23 - 40 శాతం మందికి డయేరియా మరియు 29 - 57 శాతం జీర్ణనాళ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చు. డయేరియా వ్యాధిగ్రస్థుల్లో 58 శాతం మందిలో రోగనిరోధకశక్తి బలహీనపడిందని అంచనా వేశారు. హాండ్ వాష్‌తో జనాభాలో 16 - 21 శాతం మందికి శ్వాసకోశ సంబంధ వ్యాధులు నిరోధించబడతాయి. కోవిడ్-19 కల్లోలంలో కొట్టుమిట్టాడుతున్న ప్రపంచ మానవాళికి కరోనా విధించిన నవ్య జీవనశైలిలో చేతుల శుభ్రత అతి ముఖ్యమైనదిగా చెప్పబడింది. చేతుల శుభ్రత ప్రాముఖ్యతను, అది చేసే మేలును ప్రచారం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రతియేటా 15 అక్టోబర్ రోజున "గ్లోబల్ హాండ్ వాషింగ్ డే (ప్రపంచ చేతి శుభ్రత దినం)" పాటించుట జరుగుతోంది. ప్రపంచ చేతి శుభ్రత దినం-2021 అవగాహనా కార్యక్రమాల్లో భాగంగా ఐక్యరాజ్యసమితి హస్త శుభ్రత ప్రచారానికి 'సెకండ్స్ సేవ్ లైఫ్స్ - క్లీన్ యువర్ హాండ్ (సెకన్లులో ప్రాణ రక్షణ - చేతుల శుభ్రత చేసుకుందాం)' అనబడే నినాద అంశంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అక్షరాస్యత, అధిక జనాభా, పేదరికం వంటి సమస్యలతో సతమతం అవుతున్న భారతీయులకు చేతుల పరిశుభ్రత పట్ల అవగాహన లేని కారణంగా అనేక వ్యాధులు ప్రబలడం సర్వసాధారణం అవుతున్నది. నేడు కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు నిరంతరం చేతులు శుభ్రం చేసుకోవడం కనీస అవసరం అయ్యింది. 2008లో ప్రారంభమైన గ్లోబల్ హాండ్ వాషింగ్ డే సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు, పౌరసమాజంలో చేతులు కడిగే సక్రమ పద్ధతులను విస్తృత ప్రచారం చేయవలసి ఉంది. చేతులు శుభ్రం చేసుకునే పద్ధతి, వాడవలసిన సబ్బు, శుభ్రత లేమితో సంక్రమించే వ్యాధుల పట్ల స్పష్టత తేవడానికి ఈ సందర్భం ప్రత్యేకంగా ఉపయోగపడాలి.

బయటి నుండి ఇంటిలోకి చేరగానే చేతులను శుభ్రం చేసుకోవాలి. చేతుల శుభ్రతకు కనీసం 20 సెకన్ల సమయం ఇవ్వాలి. తుమ్మిన, దగ్గిన ప్రతిసారి చేతులు శుభ్రం చేసుకునే అలవాటు మంచిది. బయట పలు వస్తు ఉపరితలాలు మరియు కరెన్సీ తాకే వారు తప్పక చేతులను కడుక్కోవాలి. రోగులకు సహాయం చేసే వారు అత్యంత జాగ్రత్తగా హాండ్ వాష్ చేసుకోవాలి. భోజనం లేదా పలహారం చేసే ముందు మరియు తరువాత చేతుల శుభ్రత అవసరమని గుర్తుంచుకోవాలి. టాయిలెట్స్, చెత్త చెదారాన్ని ముట్టినపుడు, జంతువులను తాకినపుడు, ఇల్లు చేరినపుడు, పిల్లలను తాకేటపుడు, చేతుల అపరిశుభ్రంగా ఉన్నపుడు, వంటకు ముందు తరువాత, గాయాలను తాకిన తరువాత, జంతు మలమూత్రాలను తాకినపుడు, ముక్కు చీదిన తరువాత తప్పక హాండ్ వాష్ చేసుకోవాలి. హెపటైటిస్, ఫుడ్ పాయిజనింగ్, డయేరియా లాంటివి అపరిశుభ్ర చేతుల వల్ల వస్తాయని అంటున్నారు. భారత్‌లో 10 మిలియన్ల మంది అపరిశుభ్ర ఆహారం తీసుకున్న కారణంగా వచ్చాయని నివేదికలు తెలుపుతున్నాయి. భారతీయుల జీవనవిధానంలో చేతులతో భుజించడం అలవాటు ఉంది. అందువల్ల చేతులు అపరిశుభ్రతగా ఉన్నట్లైతే వ్యాధులు రావడం ఖాయం అని మరువరాదు. సర్వే వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా 1.8 మిలియన్ల 5 ఏళ్ళలోపు పిల్లలు న్యుమోనియా మరియు డయేరియా సంబంధ వ్యాధులతో మరణిస్తున్నారని విశ్లేషించారు. చేతులకు ఇరువైపుల, వేళ్ల మధ్య, మణికట్టు, అరచేయి, బొటనవేలు, గోర్ల భాగాలను సబ్బు (బార్ లేదా లిక్విడ్ సోప్) నురగతో ట్యాప్ వాటర్‌తో కడగడం సర్వదా అత్యవసరాని తెలుసుకోవాలి. పాత్రల్లో నిలువ ఉంచిన నీటి కన్న ప్రవహించే నీటితో హాండ్ వాష్‌చేసుకోవడమ మంచిదని తెలుసుకోవాలి. చేతులు కడిగిన వెంటనే శుభ్రమైన టవల్ లేదా గుడ్డ లేదా టిష్యూ పేపర్‌తో ఆరిపోయేలా తుడుచుకోవాలి. టవల్ పరిశుభ్రంగా లేని యెడల చేతులు శుభ్రంగా కడిగిన ప్రయోజనం శూన్యమని తెలుసుకోవాలి. ప్రయాణంలో 60 శాతం ఆల్కహాల్ కలిగిన సానిటైజర్‌ను వాడడం మంచిది. భోజనం శుభ్రంగా ఉండడంతో పాటు త్రాగు నీరు, పీల్చే గాలి మరియు తినే చేతులు కూడా పరిశుద్ధతతో ఉంటేనే మనకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలుసుకుందాం. చేతులను శుభ్రంగా కడుగుదాం, వ్యాధుల నుండి రక్షణ పొందుదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## గోర్ఖా సమస్య పరిష్కారానికి చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:గూర్ఖా సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది. సమస్య పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను చర్చించడానికి కేంద్ర హోంశాఖత్రిముఖ చర్చలు జరిపింది. దార్జీలింగ్ కొండలు, టెర్రాయి, దూర్స్ ప్రాంతానికి చెందిన గూర్ఖాల ప్రతినిధులు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో ఈ రోజు హోం శాఖ చర్చలు జరిపింది. కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ అమిత్ షా అధ్యక్షతన ఈ చర్చలు జరిగాయి. గూర్ఖా ప్రతినిధి వర్గానికి దార్జీలింగ్ పార్లమెంట్ సభ్యుడు శ్రీ రాజు బిష్ట్ నాయకత్వం వహించారు. గోర్ఖాలు, గూర్ఖా ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన శ్రీ అమిత్ షా దృష్టికి తీసుకుని వచ్చారు.

గూర్ఖా ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని శ్రీ అమిత్ షా అన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలను శ్రీ షా తెలుసుకున్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ సీనియర్ అధికారుల సమక్షంలో 2021 నవంబరులో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రి నిర్ణయించారు. ఈ సమావేశానికి సీనియర్ అధికారులను పంపాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. దార్జీలింగ్ కొండలు,టెర్రాయి, దూర్స్ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసే అంశానికి మోదీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది.

ఈ సమావేశంలో రాష్ట్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ నిత్యానంద్ రాయ్, మైనారిటీ వ్యవహారాల మంత్రి మరియు అలిపుర్ ద్వార్ పార్లమెంటు సభ్యుడు శ్రీ జాన్ బార్లా, కేంద్ర హోం కార్యదర్శి శ్రీ అజయ్ భల్లా, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిల్ కుమార్ ఝా , రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ వివేక్ జోషి, పశ్చిమ బెంగాల్ ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్ శ్రీ కృష్ణ గుప్తా మరియు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. గూర్ఖాల ప్రతినిధి బృందంలో దార్జీలింగ్ శాసనసభ్యుడు నీరజ్ జింబా, కుర్సోంగ్ శాసనసభ్యుడు బి. పి. బజ్‌గైన్, కల్చిని శాసనసభ్యుడు బిషాల్ లామా,జిఎన్ఎల్ఎఫ్ అధ్యక్షుడు మన్ ఘిసింగ్, సీపీఆర్ఎం అధ్యక్షుడు ఆర్‌బి రాయ్, గోరానిమో అధ్యక్షుడు దవా పఖ్రిన్, ఏబీజీఎల్ అధ్యక్షుడు ప్రతాప్ ఖాటి ,సుమూమో అధ్యక్షుడు బికాష్ రాయ్ కూడా సమావేశంలో పాల్గొన్నారు

## ఆఫ్ఘనిస్తాన్ పై జి-20 దేశాల అసాధారణ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న - ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:ఆఫ్ఘనిస్తాన్ పై జి-20 దేశాలు నిర్వహించిన అసాధారణ శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ ఉదయం దృశ్య మాధ్యమం ద్వారా పాల్గొన్నారు. ప్రస్తుతం జి-20 దేశాల కూటమి కి అధ్యక్ష స్థానంలో ఉన్న ఇటలీ, ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇటలీ ప్రధాన మంత్రి శ్రీ మారియో డ్రాగి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆఫ్ఘనిస్తాన్ లో మానవతావాద పరిస్థితులు; ఉగ్రవాదానికి సంబంధించిన ఆందోళనలతో పాటు ఆ దేశంలో మానవ హక్కులకు సంబంధించిన సమస్యలను ఈ సమావేశం పరిగణలోకి తీసుకుంది.

ప్రధానమంత్రి ఈ సమావేశంలో మాట్లాడుతూ, ఆఫ్ఘనిస్తాన్ లో ప్రస్తుత పరిస్థితులను పరిశీలించడానికి, ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో జి-20 దేశాల కూటమి అధ్యక్ష స్థానంలో ఉన్న ఇటలీ చొరవను స్వాగతించారు. భారత - ఆఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య శతాబ్దాల నాటి ప్రజల పరస్పర సంబంధాల గురించి, ఆయన నొక్కిచెప్పారు. గత రెండు దశాబ్దాలుగా, ఆఫ్ఘనిస్తాన్ లో యువత మరియు మహిళల సామాజిక-ఆర్థికాభివృద్ధి, సామర్థ్యాల నిర్మాణానికి భారతదేశం దోహదపడిందని, ప్రధానమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆఫ్ఘనిస్తాన్ లో 500 కి పైగా అభివృద్ధి ప్రాజెక్టులను భారతదేశం అమలు చేసిందని కూడా ఆయన గుర్తు చేశారు.

ఆఫ్ఘనిస్తాన్ ప్రజలు భారతదేశం పట్ల గొప్ప స్నేహ భావాన్ని కలిగి ఉన్నారని ప్రధానమంత్రి గుర్తించారు. ఆకలితో పాటు, పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్న ఆఫ్ఘనిస్తాన్ ప్రజల బాధ పట్ల ప్రతి భారతీయ పౌరుడు విచారం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలియజేశారు. మానవత్వం తో కూడిన తక్షణ సహాయం అందుకోడానికి ఆఫ్ఘనిస్తాన్ కు ఎటువంటి అవరోధాలు లేకుండా చూడాల్సిన అవసరం అంతర్జాతీయ సమాజంపై ఉందని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు.

ప్రాంతీయంగా లేదా అంతర్జాతీయంగా ఆఫ్ఘనిస్తాన్ భూభాగం విప్లవానికి, తీవ్రవాదానికి కేంద్రంగా తయారవకుండా చూసుకోవాల్సిన అవసరాన్ని కూడా ప్రధానమంత్రి ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ఈ ప్రాంతంలో విప్లవ వాదం, ఉగ్రవాదం, మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా, మన ఉమ్మడి పోరాటాన్ని ఉధృతం చేయవలసిన అవసరాన్ని కూడా ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు.

గత 20 సంవత్సరాల సామాజిక-ఆర్థిక ప్రయోజనాలను కాపాడటానికి, అదే విధంగా తీవ్రవాద భావజాల వ్యాప్తి ని పరిమితం చేయడంతో పాటు, మహిళలు, మైనారిటీలతో కలిసి, ఆఫ్ఘనిస్తాన్ లో ఒక సమగ్ర పరిపాలన కోసం ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ఆఫ్ఘనిస్తాన్ లో ఐక్యరాజ్యసమితి ముఖ్యమైన పాత్ర పోషించాలని ఆయన పేర్కొంటూ, ఆఫ్ఘనిస్తాన్ పై ఐక్యరాజ్య సమితి మండలి తీర్మానం-2593 లో ఉన్న సందేశానికి జి-20 మద్దతు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆఫ్ఘనిస్తాన్ పరిస్థితిలో కావలసిన మార్పు తీసుకురావడం కోసం, ఏకీకృత అంతర్జాతీయ ప్రతిస్పందనను రూపొందించాలని ప్రధానమంత్రి అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు. లేని పక్షంలో, ఆఫ్ఘనిస్తాన్ పరిస్థితిలో కావలసిన మార్పు తీసుకురావడం చాలా కష్టం అని ఆయన స్పష్టం చేశారు.

## మోసపూరితంగా రూ. 134 కోట్ల ఐటిసిని క్లెయిమ్ చేసినందుకు 1 వ్యక్తిని అరెస్టు చేసిన ఢిల్లీ సిజిఎస్‌టి అధికారులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:మోసపూరితంగా ఐజిఎస్‌టిని రిఫండ్ కోరే ఉద్దేశంతో గుడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జిఎస్‌టి) కింద రూ. 134 కోట్ల మేరకు నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను పొంది, ఉపయోగించుకుంటున్న కృత్రిమ ఎగుమతిదారుల నెట్‌వర్క్‌ను తూర్పు ఢిల్లీలోని కేంద్ర గుడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సిజిఎస్‌టి), కమిషనరేట్ కు చెందిన అధికారులు వివరణాత్మక విశ్లేషణ చేసి, వెలికితీశారు. నష్ట విశ్లేషణ (రిస్క్ అనాలిసిస్) ఆధారంగా అనుమానాస్పదమైన ఎగుమతిదారు ఎం/ఎ స్ వైబ్ ట్రేడెక్స్‌ను పరిశీలనకు గుర్తించారు. ఎం/ఎ స్ వైబ్ ట్రేడెక్స్ పాన్ మసాలా, నమిలే పొగాకు, ఎఫ్ఎంసిజి వస్తువులు తదితరాల ఎగుమతులలో నిమగ్నమై ఉంది.

కృత్రిమ ఎగుమతిదారుల నెట్‌వర్క్‌ను చిరాగ్ గోయెల్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. అతడు యుకెలోని యూనివర్సిటీ ఆఫ్ సందర్‌లాండ్ నుంచి ఎంబిఎ డిగ్రీ చేశాడు. ప్రస్తుతం పరారీలో ఉన్న అతడి భాగస్వామి యాజమాన్యంలోని రెండు సరఫరా సంస్థలు/ కంపెనీలు ఉత్పత్తి చేసిన ఇ-వే బిల్లులను విస్తృతంగా విశ్లేషించిన తర్వాత, నిర్దిష్ట వాహనాల ద్వారా ఉద్దేశిత వస్తువుల సరఫరా చేస్తున్నట్టుగా ఉత్పత్తి చేసిన ఈ వే బిల్లులు నకిలీవని తేలింది. ఆ వాహనాలను సుదూరంగా ఉన్న గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోని నగరాలలో తిప్పుతున్నారు తప్పు, పేర్కొన్న కాలంలో అవి ఢిల్లీలో ప్రవేశించలేదు. వీటిపై వారు పొంది, వినియోగించుకున్న నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ విలువ రూ. 134 కోట్లు. ప్రభుత్వాన్ని మోసం చేసేందుకు ఈ లోతైన కుట్రకు సూత్రధారి చిరాగ్ గోయెల్. సిజిఎస్‌టి చట్టం, 2017లోని సెక్షన్ 132(1)(సి) కింద నిర్దేశించిన విచారణ అర్హమైన, నాన్ బెయిలబుల్ నేరాలకు పాల్పడ్డాడు.

## పునరుజ్జీవనం మరియు పట్టణాలలో మార్పు తీసుకుని రావడానికి రూపొందించిన అటల్ మిషన్ అమృత్ 2.0 ని 2025-26

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు సమావేశం అయిన మంత్రివర్గం దేశంలో పునరుజ్జీవనం మరియు పట్టణాలలో మార్పు తీసుకుని రావడానికి రూపొందించిన అటల్ మిషన్ అమృత్ 2.0 ని 2025-26 వరకు అమలు చేయడానికి ఆమోదం తెలిపింది. ఆత్మ నిర్భర్ భారత్ సాధనలో భాగంగా పట్టణాల్లో నీటి వినియోగ విధానాలను మెరుగుపరచి ' నీటి భద్రత' ' స్థిరమైన అభివృద్ధి' సాధించాలన్న లక్ష్యంతో అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర అమలు చేస్తున్నది. ప్రజలకు సురక్షిత మంచినీరు సరఫరా చేసి, పారిశుధ్య పరిస్థితులను మెరుగు పరచే అంశాలకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కల్పించి, నీటి వనరులను సంరక్షించడం/ జల వనరులను మెరుగుపరచడం, బావులు, చెరువుల పునరుజ్జీవనం, ఉపయోగించిన నీరును శుద్ధి చేసి తిరిగి వినియోగంలోకి తేవడం, వర్షం నీరును నిల్వ చేయడం ద్వారా ఈ లక్ష్యాలను సాధించాలని పథకంలో నిర్దేశించారు. పైపుల ద్వారా నీరు సరఫరా చేసి, ప్రతి ఇంటికి వ్యర్థ మురుగు సౌకర్యాలను కల్పించి పట్టణ ప్రాంతాలలో ప్రజలు సౌకర్యవంతంగా జీవించే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తుంది.

2015 జూన్ నెలలో అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (అమృత్ )ను 500 పట్టణాల్లో కొళాయి కనెక్షన్లను ఇచ్చి ప్రజలకు ప్రయోజనం కల్పించడానికి జాతీయ జల మిషన్ గా ప్రారంభించడం జరిగింది. ఈ పథకం కింద ఇంతవరకు 1.1 కోట్ల గృహాలకు కొళాయి కనెక్షన్లను కల్పించి, 85 లక్షల మురుగు/ వ్యర్థ శుద్ధి సౌకర్యాలు కల్పించారు. 6000 ఎంఎల్ డి మురుగు నీటిని శుద్ధి చేయడానికి సౌకర్యాలను కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగింది. దీనిలో భాగంగా 1,210 ఎంఎల్ డి సౌకర్యాలను అభివృద్ధి చేశారు. దీనిలో 907 ఎంఎల్ డిల శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించడానికి సౌకర్యాలను కల్పించారు. 3,600 ఎకరాల విస్తీర్ణంలో 1,820 పార్కులను అభివృద్ధి చేయడం జరిగింది. మరో 1,800 ఎకరాల్లో పచ్చదనాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు అమలు జరుగుతున్నాయి. ఇంతవరకు ముంపుకు గురవుతున్న 1,700 ప్రాంతాలకు రక్షణ కల్పించడం జరిగింది.

అమృత్ సాధించిన లక్ష్యాల స్ఫూర్తితో అమృత్ 2.0 కి కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. అమృత్ 2.0 కింద 4,378 పట్టణాల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరికి కొళాయి ద్వారా నీరు సరఫరా చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగింది. దీనితో పాటు 500 అమృత్ పట్టణాల్లో ప్రతి ఇంటికి మురుగు/ వ్యర్థ నీటి శుద్ధి సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించారు. 2.68 కొళాయి కనెక్షన్లు, 2.64 కోట్ల మురుగు/వ్యర్థ కనెక్షన్లు ఇచ్చి లక్ష్యాలను సాధించాలని నిర్ణయించడం జరిగింది.

అమృత్ 2.0 పథకాన్ని 2,77,000 కోట్ల రూపాయల ఖర్చుతో అమలు చేస్తారు. దీనిలో కేంద్రం తన వాటాగా 2021-22 నుంచి 2025-26 వరకు అయిదు సంవత్సరాల పాటు 7,760 కోట్ల రూపాయలను సమకూరుస్తుంది.

ఆధునిక సాంకేతిక విహానాల సహకారంతో పథకం అమలు జరుగుతున్న తీరును సమీక్షిస్తారు. జియో ట్యాగ్ చేయబడుతుంది. కాగితాలతో పని లేకుండా అమలు జరిగే ఈ పథకం కింద పట్టణాలు అందుబాటులో ఉన్న జల వనరులను గుర్తించడం, నీటి వినియోగం, సంరక్షణ, నీటి నష్టాలు, భవిష్యత్ అవసరాలను మదింపు వేసి కార్యాచరణ పథకాన్ని సిద్ధం చేస్తాయి. వీటి ఆధారంగా రాష్ట్ర స్థాయి కార్యాచరణ కార్యక్రమం రూపు దిద్దుకుంటుంది. రాష్ట్ర జల కార్యాచరణ ప్రణాళికగా వ్యవహరించే ఈ కార్యక్రమాన్ని కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆమోదిస్తుంది. ప్రాజెక్టులను అమలు చేయడానికి అయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు భారిస్తాయి. రాష్ట్ర స్థాయి కార్యాచరణ పథకం ఆధారంగా రాష్ట్రాలకు కేంద్రం నిధులను విడుదల చేస్తుంది.

అమృత్ 2.0 పథకం రాష్ట్రాల మధ్య ఆరోగ్యవంతమైన పోటీని ప్రోత్సహిస్తుంది. 10 లక్షలు అంతకు మించి జనాభా కలిగి ఉన్న ప్రాంతాల్లో అమలు చేస్తున్న ప్రాజెక్టులలో 10 శాతం ప్రాజెక్టులను ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో అమలు చేయాలని నిబంధన విధించారు. దీనివల్ల నిధుల సేకరణకు అవకాశం కలుగుతుంది. జల వనరుల రంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగించడానికి కూడా ఈ పథకం అవకాశం కల్పిస్తుంది. జల రంగంలో ప్రవేశించడానికి పారిశ్రామికవేత్తలు/ అంకుర సంస్థలను ప్రోత్సహించడం జరుగుతుంది. నీటి సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి సమాచార విద్య మరియు కమ్యూనికేషన్ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తారు.

స్థానిక సంస్థల ఆర్థిక , నీటి భద్రత అంశాలలో అనుసరిస్తున్న విధానాల్లో సంస్కరణలను అమలు చేయడాన్ని పథకం ప్రోత్సహిస్తుంది. నీటి అవసరాల్లో 20 శాతం అవసరాలను పునర్వినియోగ నీటి ద్వారా కల్పించడం, ఆదాయం రాని నీటి వినియోగాన్ని 20% కంటే తక్కువకు తగ్గించడం మరియు నీటి వనరుల పునరుజ్జీవనం ప్రధాన నీటి సంబంధిత సంస్కరణలుగా అమలు జరుగుతాయి. ఆస్తి పన్ను, వినియోగ ఛార్జీల వసూలు స్థానిక సంస్థల పరపతి విలువను పెంచడం లాంటి ఇతర ముఖ్యమైన సంస్కరణలను అమలు చేసే సంస్థలకు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుంది.

## సైనిక్ స్కూల్ సొసైటీతో ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగంలోని 100 పాఠశాలల అనుబంధానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:దేశ సంస్కృతి, వారసత్వ విలువలను పరిరక్షిస్తూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో కేంద్రం నూతన విద్యా విధానానికి రూపకల్పన చేసింది. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, క్రమశిక్షణ అలవరచడం, దేశభక్తిని పెంపొందించడం లక్ష్యంగా నూతన విద్యా విధానం అమలులోకి వచ్చింది. దీనిలో భాగంగా సైనిక్ స్కూళ్ల నిర్వహణా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని రావడానికి వీలు కల్పించే విధానానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు సమావేశం అయిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తున్న సైనిక్ స్కూల్స్ సొసైటీ కి అనుబంధంగా పాఠశాలలను ప్రారంభించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం పనిచేస్తున్న సైనిక్ స్కూళ్లకు సమాంతరంగా విభిన్నంగా నూతన పాఠశాలలు పనిచేస్తాయి. రాష్ట్రాలు/ స్వచ్ఛంద సేవా సంస్థలు/ ప్రైవేట్ రంగాలకు చెందిన 100 పాఠశాలలకు అనుబంధ హోదా ఇవ్వాలని నిర్ణయించారు.

సైనిక్ పాఠశాలలు మంచి నాణ్యతా విలువలతో కూడిన విద్యను తల్లిదండ్రులు వారి పిల్లలకు చేరువలోకి తీసుకుని రావడమే కాకుండా నాయకత్వ లక్షణాలను అలవరచి సైనిక దళాల్లో అత్యున్నత స్థానాలను చేరుకోవడానికి అవసరమైన విద్యను అందిస్తున్నాయి. వీటిలో విద్యను పూర్తి చేసిన విద్యార్థులు అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్, జ్యుడీషియల్ సర్వీసెస్ మరియు సైన్స్ వంటి ఇతర రంగాలలో అత్యున్నత స్థాయికి చేరుకోవడమే కాకుండా పారిశ్రామికవేత్తలుగా కూడా రాణిస్తున్నారు. దీనితో

ప్రస్తుతం దేశంలో 33 సైనిక్ స్కూళ్ళు పనిచేస్తున్నాయి. వీటి నిర్వహణలో సాధించిన అనుభవాలతో సైనిక్ స్కూల్స్ సొసైటీకి అనుబంధంగా పనిచేసే నూతన పాఠశాలలను నెలకొల్పడానికి దరఖాస్తులను ఆహ్వానించాలని నిర్ణయించడం జరిగింది. ప్రభుత్వ/ ప్రైవేట్ పాఠశాలలు/ స్వచ్ఛంద సంస్థలు తమ నిర్వహణలో పనిచేస్తున్న లేదా కొత్తగా ప్రారంభించే పాఠశాలలు అనుబంధ హోదా పొందడానికి దరఖాస్తులను సమర్పించవలసి ఉంటుంది. దరఖాస్తులను సమర్పించవచ్చు. ఈ వెబ్ సైట్ లో పూర్తి వివరాలను పొందవచ్చు.

మంత్రివర్గ ఆమోదం పొందిన పథకం వల్ల ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో విద్యా రంగంలో నూతన ఒరవడి ప్రారంభం అవుతుంది. ప్రైవేట్/ప్రభుత్వ నిర్వహణలో ఉన్న పాఠశాలల మౌలిక సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవడానికి, సైనిక్ స్కూల్ తరహా విద్యను పొందడానికి అవకాశాలను ఎక్కువ చేస్తాయి.

2022-23 విద్యా సంవత్సరం నుంచి 100 అనుబంధ పాఠశాలల్లో ఆరవ తరగతిలో దాదాపు 5,000 మందికి ప్రవేశం కల్పించడం జరుగుతుంది. ప్రస్తుతం పనిచేస్తున్న 33 సైనిక్ స్కూళ్లలో ఆరవ తరగతిలో 3,000 మందికి ప్రవేశాలు కల్పిస్తున్నారు.

సైనిక్ స్కూల్స్ విద్యా వ్యవస్థని సాధారణ విద్యా విధానంతో ఏకీకృతం చేయడం వల్ల విద్యాపరంగా , శారీరకంగా దృఢమైన విద్యార్థులను రూపొందించడానికి అవకాశం కలుగుతుంది. వీరు సాంస్కృతి అంశాలతో పాటు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉంటారు. జాతీయవాద లక్ష్యాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వడంపై దృష్టి సారించిన నాయకత్వ లక్షణాలతో నమ్మకమైన, అత్యంత నైపుణ్యం కలిగిన, బహుళ-పరిమాణ, దేశభక్తి గల యువజన శక్తిని రూపొందించాలన్న లక్ష్యంతో ఈ పథకానికి రూపకల్పన జరిగింది.

## కేంద్ర ప్రభుత్వం అసమర్థత వల్లే కరెంట్ సంక్షోభం : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, అక్టోబర్ 14:: కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల మూలంగా ప్రస్తుతం దేశమంతా కరెంట్ కోతలతో సతమవుతున్నదని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో తెలంగాణలో కరెంట్ ఇబ్బందులు లేకుండా పోయాయి.

గురువారం వనపర్తిలోని తన నివాసంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో కల్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్ష 116 ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు.ఆసరా పథకం కింద వృద్ధులు, వితంతువులకు రూ.2016, దివ్యాంగులకు రూ.3016 ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. సంక్షేమ పథకాలతో పేదలకు టీఆర్ఎస్ సర్కారు అండగా నిలుస్తుందని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు.సంక్షేమ పథకాల అమలులో ఏ రాష్ట్రం తెలంగాణకు సాటి రాదన్నారు.

దేశంలో బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు తీవ్ర కరంట్ సంక్షోభం ఎదుర్కొంటున్నాయని మంత్రి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఒక్క సంక్షేమ పథకం కూడా ఆపలేదు. ప్రణాళికాబద్ధంగా తెలంగాణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు ఏ శక్తులూ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏం చేయలేవని మంత్రి స్పష్టం చేశారు.

## కేంద్ర మంత్రి కి 174.23 కోట్ల రూపాయల మేర

## తూర్పు రైల్వే టెండర్‌లో బిడ్ రిగ్గింగ్ మరియు కార్టలైజేషన్‌కు పాల్పడిన సంస్థల అనుమతులను సిసిఐ రద్దు

హైదరాబాద్ , అక్టోబర్ 14:ఎనిమిది సంస్థలకు వ్యతిరేకంగా కాంపిటేషన్ యాక్ట్, సెక్షన్ 3 (1) లోని నిబంధనలను 2002, రెడ్ విత్ సెక్షన్ 3 (3) (ట) పోటీ వ్యతిరేక ఒప్పందాల ప్రకారం కాంపిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఈరోజు తుది ఆదేశాన్ని జారీ చేసింది.

ఈ సంస్థలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ధరలను నిర్ణయించడం, టెండర్లను కేటాయించడం, బిడ్ ధరలను సమన్వయం చేయడం మరియు బిడ్డింగ్ ప్రక్రియలో తారుమారు చేయడం ద్వారా తూర్పు రైల్వేకు యాక్సిల్ బేరింగ్స్ సరఫరాలో కార్టలైజేషన్‌లో పాల్గొన్నట్లు సిసిఐ గుర్తించింది. ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాలలో ఈ-మెయిల్‌లు, కాల్ వివరాలు రికార్డులు మరియు సంస్థల ప్రతినిధుల స్టేట్‌మెంట్‌లు ఉన్నాయి. ఎక్స్ఛేంజ్ చేయబడిన ఇ-మెయిల్‌లు తమ మధ్య యాక్సిల్ బేరింగ్‌ల సేకరణ కోసం భారతీయ రైల్వే టెండర్లకు సంబంధించి పరిమాణ కేటాయింపు గురించి చర్చించాయని చూపించాయి. విక్రేతలు కూడా కొందరు అంగీకరించిన పరిమాణంలో గెలవని పక్షంలో పరిహార యంత్రాంగం గురించి చర్చించినట్లు కనుగొనబడింది.

తూర్పు రైల్వే తరపున దాఖలు చేసిన సూచన ఆధారంగా ఈ కేసు ప్రారంభించబడింది.

ఈ నేపథ్యంలో తూర్పు రైల్వే ద్వారా తేలిన టెండర్‌లో బిడ్ రిగ్గింగ్ మరియు కార్టలైజేషన్‌కు పాల్పడిన సంస్థలపై సిసిఐ నిలిపివేత ఉత్తర్వును జారీ చేసింది. ఏదేమైనా పరిమిత సిబ్బంది మరియు టర్నోవర్ కలిగిన సంస్థలు ఎంఎస్ఎంఈలుగా పరిగణించబడుతున్న సిసిఐ ఎటువంటి ద్రవ్య జరిమానా విధించడం మానుకుంది. కోవిడ్-19 నేపథ్యంలో ఎంఎస్ఎంఈ రంగంపై ఆర్థిక ఒత్తిడితో పాటుగా వారి ప్రమేయాన్ని గుర్తించి సంస్థలు అనుసరించిన సహకార మరియు వ్యతిరేక విధానం గుర్తించబడింది.

ఈ ఆర్డర్ ఖీవట అ. ఐనీ. 02 నాట 2018 ద్వారా జారీ చేయబడింది. మరియు ఆర్డర్ కాపీ సిసిఐ వెబ్‌సైట్ లిలిలి.ఇఇతి.ణనీల.తిని లో అందుబాటులో ఉంది.

## నైరుతి తిరోగమనం: ఏపీలో రెండు రోజులు వర్షాలు

అమరావతి, అక్టోబర్ 14:తూర్పు మధ్య బంగాళాఖాతం దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది.

దీని ప్రభావంతో రానున్న 24 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. వచ్చే 24 గంటల్లో ఇది పశ్చిమ?వాయవ్య దిశగా ప్రయాణించి దక్షిణ ఒడిశా, ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాలను చేరుకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దీని ప్రభావంతో రానున్న 48 గంటల్లో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ అధికారులు తెలిపారు.

## రైతు బంధు చెక్కుల దుర్వినియోగంలో 23 మంది అరెస్ట్

నల్లగొండ, అక్టోబర్ 14:: జిల్లాలో గత కొద్ది రోజులుగా సంచలనం సృష్టిస్తున్న రైతుబంధు చెక్కుల దుర్వినియోగం కేసును నల్లగొండ జిల్లా పోలీసులు ఛేదించినట్లు అదనపు ఎస్పీ నర్మద తెలిపారు.

గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు.

రైతు బంధు పథకంలో భాగంగా జిల్లాలోని గుర్రంపోడు, పెద్ద అడిశర్లపల్లి, చింతపల్లి, నాంపల్లి, చండూర్ మండలాల పరిధిలో రైతాంగానికి చెక్కులు పంపిణీ చేశారు. అయితే చనిపోయిన వారి పేర్ల మీద, భూమి వివరాలు తప్పుగా పడిన వారి పేర్ల మీద, ఇతర ప్రాంతాలలో ఉంటూ చెక్కులు తీసుకోని రైతుల పేర్ల మీద వచ్చిన చెక్కులను కొందరు రెవెన్యూ అధికారులు, దళారీలు, బ్యాంకు అధికారులతో కుమ్మక్కయ్యారు.

అక్రమంగా 547 చెక్కుల ద్వారా రూ. 61,50,460 నగదును అక్రమంగా డ్రా చేశారని అదనపు ఎస్పీ నర్మద వివరించారు. ఈ మొత్తం వ్యవహారంలో అయిదు మండలాల పరిధిలో అయిదు క్రిమినల్ కేసులను నమోదు చేసి 23 మందిని రిమాండ్ కు తరలించినట్లు ఆమె వివరించారు.

ఈ కేసు విచారణలో సమర్థవంతంగా పని చేసిన దేవరకొండ డీఎస్పీ ఆనంద్ రెడ్డి, నల్లగొండ డీఎస్పీ వెంకటేశ్వర్ రెడ్డి, మల్లేపల్లి సీఐ రవీందర్, నాంపల్లి సీఐ సత్యం, చండూర్ సీఐ మధు, గుర్రంపోడు ఎస్.ఐ. శీనయ్య, గుడిపల్లి ఎస్.ఐ. వీరబాబు, నాంపల్లి ఎస్.ఐ. రఫీ, చింతపల్లి ఎస్.ఐ. వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బందిని ఆమె అభినందించారు.

## టీఆర్ఎస్‌లోకి గూడూరు యువత..గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి



కమలాపూర్, అక్టోబర్ 14:: హుజూరాబాద్ నియోజకవర్గంలోని యువత టీఆర్ఎస్ బాటపడుతున్నారు.

సంక్షేమ సర్కారు వెంటే ఉంటామని నినదిస్తున్నారు. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది యువకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో గురువారం టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడారు. బీజేపీ చేస్తున్న కుట్రలను యువత తిప్పికొట్టాలని సూచించారు.

అసత్య ప్రచారాలు.. అబద్ధాలతో యువతను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలో అడ్రస్ లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్‌లో చేరినవారిలో బండి అఖిల్, బండి శ్రీనివాస్, కుమ్మరి కృష్ణబాబు, కుమ్మరి కృష్ణ, రామంచ రాజు, కుమ్మరి అఖిల్, రాజేశ్, హరీశ్, తెప్ప రజినీకాంత్, కుమ్మరి జగన్, నగరబోయిన నవీన, కుమ్మరి శ్రీకాంత్, గణేశ్ ఉన్నారు.

# స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శ్రీ అనురాగ్ ఠాకూర్ హుమాయూన్ సమాధి ఆవరణలో క్లీన్ ఇండియా డ్రైవ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:ఒక్కసారి వాడిపడేసే ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రధానంగా శుభ్రపరచడంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం కోసం ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమం చేపట్టబడింది

కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ స్వచ్ఛంద సేవకులతో కలిసి ఈ రోజు ఉదయం ఢిల్లీలోని హుమయూన్ సమాధి ఆవరణలో స్వచ్ఛ భారత్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. యువజన వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీమతి ఉషా శర్మ మరియు మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు మరియు ఎన్‌వైకెఎస్ మరియు వివిధ గ్రూపుల వాలంటీర్లు కూడా ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారు. యువ వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వశాఖ యొక్క దేశవ్యాప్త నెల సుదీర్ఘ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఇది చేపట్టబడింది. ప్రధానంగా చెత్త సేకరించడం మరియు తొలగించడం దీని ఉద్దేశం. ఆజాది కా అమృత్ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టబడింది.

ఈ సందర్భంగా శ్రీ అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ " జాతిపిత మహాత్మా గాంధీ కల నెరవేర్చడమే క్లీన్ ఇండియా క్యాంపెయిన్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మేము స్వచ్ఛ భారత్ డ్రైవ్ నిర్వహించడమే కాకుండా పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన పరిసరాల గురించి అవగాహన కల్పిస్తున్నాము. పౌరుల స్వచ్ఛంద భాగస్వామ్యం ద్వారా యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ 75 లక్షల కిలోల వ్యర్థాలను ప్రధానంగా ప్లాస్టిక్ వ్యర్థాలను 2021 అక్టోబర్ 1 నుండి 31 వరకు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. "కార్యక్రమంలో మొదటి 10 రోజుల్లో క్లీన్ ఇండియా డ్రైవ్ ద్వారా దేశవ్యాప్తంగా 30 లక్షల కిలోల వ్యర్థాలు సేకరించబడ్డాయి. 31 అక్టోబర్ 2021 లోపు దేశవ్యాప్తంగా 75 లక్షల కిలోగ్రాములకు పైగా వ్యర్థాలను సేకరిస్తామని నా దృఢ విశ్వాసం"అని శ్రీ ఠాకూర్ తెలిపారు.

రోడ్లపై మరియు పార్కుల్లో చిప్స్ మరియు ప్లాస్టిక్ సీసాలు మరియు ఇతర వ్యర్థ పదార్థాలను, చెత్తాచెదారం వేయవద్దని శ్రీ ఠాకూర్ దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన ఇళ్లల్లో నిర్వహించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో కూడా పరిశుభ్రతను పాటించడం మన బాధ్యత. ప్రతిఒక్కరూ తెలుసుకుని డస్ట్‌బిన్‌లను ఉపయోగిస్తే భవిష్యత్తులో ఇలాంటి పరిశుభ్రత డ్రైవ్‌లు ఉండాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు.

క్లీన్ ఇండియా అనేది నెహ్రూ యువ కేంద్ర సంస్థ (ఎన్‌వైకెఎస్) అనుబంధ యూత్ క్లబ్‌లు ఉ నేషనల్ సర్వీస్ స్కీమ్ అనుబంధ సంస్థల నెట్‌వర్క్‌ల ద్వారా అలాగే వివిధ వాటాదారుల క్రాస్ సెక్షన్ ద్వారా దేశవ్యాప్తంగా 744 జిల్లాల్లోని 6 లక్షల గ్రామాల్లో నిర్వహించే యువత నేతృత్వంలోని కార్యక్రమం. మతపరమైన సంస్థలు, టీచర్లు, కార్పొరేట్ సంస్థలు, టీవీ మరియు ఫిల్మ్ యాక్టర్స్, మహిళా గ్రూప్ మరియు ఇతరులు వంటి నిర్దిష్ట జనాభా కూడా స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనడం కోసం ఒక ప్రత్యేక నిర్దేశిత రోజున తమ సంఘీభావాన్ని ప్రదర్శిస్తుంది. పర్యాటక ప్రదేశాలు, బస్టాండ్/రైల్వే స్టేషన్లు, జాతీయ రహదారి మరియు విద్యాసంస్థలతో పాటు చారిత్రక/ఐకానిక్ ప్రదేశాలు మరియు హాట్‌స్పాట్‌లలో పరిశుభ్రత డ్రైవ్‌లు చేపట్టబడ్డాయి.

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆజాది కా అమృత్ కా అమృత్ మహోత్సవాల స్మారకార్థం 1 అక్టోబర్ 2021 నుండి అక్టోబర్ 31, 2021 వరకూ దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఎన్‌వైకెఎస్,ఎన్ఎస్ఎస్, యూత్ క్లబ్‌లు మొదలైనవి కార్యక్రమంలో పాల్గొంటున్నాయి. క్లీన్ ఇండియా అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది సామాన్యుడి యొక్క నిజమైన సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న వారి సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది.

స్వచ్ఛ అభియాన్‌ను ప్రధాన మంత్రి శ్రీనరేంద్ర మోదీ 2014లో ప్రారంభించారు. అప్పటి నుండి ఈ విషయంలో విశేషమైన ముందడుగు గమనించవచ్చు. క్లీన్ ఇండియా ప్రోగ్రామ్ అనేది ప్రధాన మంత్రి పునరుద్ధరించిన సంకల్పం మరియు నిబద్ధతతో కొనసాగిస్తున్న కార్యక్రమానికి కొనసాగింపు. ఇది నిజంగా క్లీన్ ఇండియా కార్యక్రమంలో భాగం కావడానికి మనందరికీ గొప్ప అవకాశం. యువత మరియు తోటి పౌరుల సమష్టి కృషితో మరియు వాటాదారులందరి మద్దతుతో భారతదేశం నిస్సందేహంగా పరిశుభ్రత డ్రైవ్‌లను ప్రారంభిస్తుంది మరియు పౌరులకు మెరుగైన జీవన పరిస్థితులను సృష్టిస్తుంది.

# అవార్డులు మరెంతో మందికి ప్రోత్సాహాన్ని అందిస్తాయి - ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:అవార్డులు అందజేయడం ద్వారా మరెంతో మందికి ప్రేరణ కలుగుతుందని, భాషాభివృద్ధి దిశగా యువత ముందుకు రావడానికి దోహదపడుతుందని గౌరవ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు తెలిపారు. శ్రీ వెంకయ్య నాయుడు గారు డిగ్రీ చదివే రోజుల్లో వారి తెలుగు ఆచార్యులైన శ్రీపోలూరి హనుమజ్జానకీ రామశర్మ గారి పేరిట తెలంగాణ సారస్వత పరిషత్ ద్వారా స్వయంగా అవార్డును నెలకొల్పి, తొలి అవార్డును శ్రీ కోవెల సుప్రసన్నాచార్య గారికి అందజేశారు.

తమ ఆచార్యుల పేరిట అవార్డును ఏర్పాటు చేసి, అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్న ఉపరాష్ట్రపతి, శ్రీ పోలూరి హనుమజ్జానకీ రామశర్మ గారి జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. చదువు నేర్పిన గురువు సాక్షాత్తు భగవంతుడి స్వరూపమన్న పెద్దల మాటలను ఉద్ఘాటించిన ఆయన, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు లాంటి పురాణపురుషులు సైతం గురు సుశ్రూషలు చేశారన్నారు. డిగ్రీ చదివే రోజుల్లో తెలుగు భాష పట్ల, తెలుగు సాహిత్యం పట్ల, శ్రీ హనుమజ్జానకీరామ శర్మ గారు మక్కువ పెరిగేలా చేశారన్న ఉపరాష్ట్రపతి, తమ రాజకీయ జీవితంలో వివిధ అంశాల పట్ల అవగాహన స్వతహాగానే పెంచుకోగలిగినా, వాటిని ధాటిగా మాట్లాడగలిగే నేర్పు వారి ప్రేరణతోనే వచ్చిందన్నారు.

ఏటా తమ మిత్రులు నిర్వహించే శ్రీ పోలూరు హనుమజ్జానకీరామశర్మ గారి జయంతి కార్యక్రమంలో ప్రోటోకాల్ ఇబ్బందుల కారణంగా పాల్గొనలేకపోవడం పట్ల విచారం వ్యక్తం చేసిన ఉపరాష్ట్రపతి, ఇవాళ అవార్డును ఏర్పాటు చేసి, అందజేయడం సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఈ సందర్భాన్ని గురురుణం తీర్చుకోవడంగా పత్రికల్లో రాశారన్న ఆయన, ఇలాంటివి ఎన్ని చేసినా తల్లిదండ్రుల రుణం, గురువుల రుణం తీర్చుకోలేమని తెలిపారు. శ్రీ పోలూరి హనుమజ్జానకీరామ శర్మ గారిని చూడగానే ఏదో తెలియని గౌరవం కలుగుతుందన్న ఉపరాష్ట్రపతి, సంప్రదాయబద్ధమైన పంచె కట్టు, చక్కని బొట్టు, పండిత వర్చస్సుతో ఇట్టే ఆకర్షించే మూర్తీభవించిన తెలుగుదనం వారిదని తెలిపారు.

తెలంగాణ సారస్వత పరిషత్ అంటే తమకు ప్రత్యేకమైన అభిమానమన్న ఉపరాష్ట్రపతి, మాతృభాషను నేర్చుకోవడం కూడా నేరంగా పరిగణించే రోజుల్లో, తెలుగు భాషను సంరక్షించుకునే సంకల్పంతో 1943లో ఈ సంస్థ ఏర్పాటైందన్నారు. ఎప్పటికప్పుడు నిత్యనూతనత్వాన్ని సంతరించుకుంటూ తెలుగు భాషా వెలుగుల్ని ముందు తరాలకు అందించేందుకు కృషి సలుపుతున్న పరిషత్తు కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమన్న ఆయన, సంస్కృతి సారస్వత వికాసానికి కృషి చేయడం, నిరక్షరాస్యతను నిర్మూలించి మాతృభాషలో విద్యావ్యాప్తి కొనసాగించడం లాంటి ప్రధాన ఉద్దేశాలతో ప్రారంభమై... సభలు సమావేశాల నిర్వహణ, ప్రాచీన సారస్వత ముద్రణ, పారిభాషిక-మాండలిక పదకోశాల తయారీ లాంటి కార్యక్రమాలను కొనసాగించడం ముదావహమని తెలిపారు. ఈ సందర్భంగా నాటి అధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు, శ్రీ సి.నారాయణరెడ్డి కృషిని ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, వారి స్ఫూర్తితో తెలంగాణ సారస్వత పరిషత్ ముందుకు సాగుతుండడం అభినందనీయమని తెలిపారు.

ఈ సందర్భంగా అవార్డు గ్రహీత శ్రీ కోవెల సుప్రసన్నా చార్యకి అభినందనలు తెలియజేసిన ఉపరాష్ట్రపతి, కవిగా... పద్య విద్య మీద గాఢమైన అనురాగం ఉన్నా, ఆధునిక కవిత్వ చేతనను ఆవిష్కరించేందుకు వారు కృషి చేశారని తెలిపారు. సమాజంలో అక్కడక్కడా పేరుకుపోయిన వివక్షలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన భారతీయ తత్వవేత్తల దృష్టిని సమగ్ర యోగ భావనలను కవిత్వంలోకి ప్రవేశపెట్టే చొరవ చేసిన శ్రీ సుప్రసన్నాచార్య గారు, ఆధునిక సాహిత్య విమర్శలో నవ్య సంప్రదాయ వాదాన్ని ఆవిష్కరించారని తెలిపారు. ఇలాంటి వారి స్ఫూర్తితో మాతృమూర్తి, మాతృభాష, జన్మభూమి, మాతృదేశం, చదువు చెప్పిన గురువులను స్మరించుకుంటూ మన భారతీయ సంస్కృతి మనకు నేర్పించిన వసుధైవ కుటుంబక భావన, ప్రకృతిని ప్రేమించడం ? ప్రకృతితో కలిసి జీవించడం లాంటి అంశాలను యువత అవగతం చేసుకుని నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి డా. జె.చెన్నయ్య... సాహిత్య అకాడమీ ప్రచురణల్లో భాగంగా రచించిన పరిషత్ పూర్వ అధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావు జీవితానికి సంబంధించిన పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. అనంతరం కిన్నెర ఆర్ట్స్ థియేటర్ వారు భారత అమృతోత్సవాలను పురస్కరించుకుని ప్రచురించిన కవితా సంకలనం అమృతోత్సవ భారతి వస్తకాన్ని ఆవిష్కరించారు. అమృతోత్సవ భారతి పుస్తకంలో ఎంతో స్ఫూర్తి దాగి ఉందన్న ఆయన, నాడు స్వరాజ్య ఉద్యమంలో ఎంతో మంది కవులు దేశభక్తిని ప్రబోధించి ఉద్యమం దిశగా ప్రేరేపించారని, ఈ పుస్తకం ఆ స్ఫూర్తిని మరింత ఉత్తేజితం చేసే విధంగా ఉందని తెలిపారు.

మాతృభాష ఔన్నత్యాన్ని వివరించిన ఉపరాష్ట్రపతి, రాజకీయంగా, సామాజికంగా, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించిన వారిలో చాలా మంది వారి వారి మాతృభాషల్లోనే విద్యాభ్యాసం చేశారన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి పేర్లను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. పరిపాలన, న్యాయరంగంతోపాటు ప్రజలతోనేరుగా అనుసంధానమయ్యే ప్రతిరంగంలోనూ మాతృభాష వినియోగాన్ని మరింత పెంచాల్సిన అవసరాన్నీ ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి నొక్కిచెప్పారు.

అంతకుముందు, శ్రీ పోలూరి హనుమజ్జానకీ శర్మ గారి సాహిత్యసేవను ప్రతిబింబించేలా ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఉపరాష్ట్రపతి తిలకించారు.

తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి. రమణాచారి, తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ జె. చెన్నయ్య, పురస్కార గ్రహీత ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య, విశ్రాంత ఐ.పి.ఎస్. అధికారి డా. ఆర్. ప్రభాకర రావు, ఆల్ ఇండియా రేడియో విశ్రాంత డీజీ శ్రీ రేవూరు అనంత పద్మనాభ రావు, కిన్నెర ఆర్ట్స్ థియేటర్ కార్యదర్శి శ్రీ మద్దాళి రఘురామ్ సహా పలువురు భాషాభిమానులు, భాషావేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి : డిఐజి రంగనాథ్

నల్లగొండ, అక్టోబర్ 14:: విజయదశమి పండుగ జిల్లా ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని, జిల్లా అన్ని రంగాలలో అగ్రభాగంలో ఉండాలని కోరుతూ డిఐజి ఏ.వి. రంగనాథ్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో డిఐజి రంగనాథ్, సతీమణి లావణ్య రంగనాథ్ ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు.

పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు. అనంతరం ఎం.టి. విభాగం వద్ద వాహనాల పూజ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.

పూజా కార్యక్రమాలలో డిటిసి ఎస్పీ సతీష్ చోడగిరి, అదనపు ఎస్పీ నర్మద, ఏ.ఆర్. డీఎస్పీ సురేష్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నర్సింహా చారి, శ్రీనివాస్, సిబ్బంది జలీల్, లియాఖత్, లాజర్, ఖాసీం డ్రైవర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు..!!!

### -జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

సంగారెడ్డి, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి)విజయదశమి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావుజిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా దసరా వేడుకలు జరుపుకుంటామని అన్నారు.

ఈ విజయదశమితో ప్రతి ఒక్కరు చేపట్టిన పనులు విజయవంతమై అన్ని శుభాలే జరగాలని ఆయన ఆకాంక్షించారు. అందరూ విజయదశమి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. అన్ని రంగాలలో జిల్లాను అగ్రగామిగా నిలపడానికి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

కోవిడ్ లాంటి చెడును పారదోలడానికి అందరూ సమిష్టిగా సహకరించాలన్నారు. విజయానికి సంకేతంగా కోవిడ్ మహమ్మారి నుండి విముక్తులై అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కలెక్టర్ కోరారు. కోవిడ్ నిబంధనలతో పండుగను జరుపుకోవాలని ఆయన సూచించారు.

# విద్యాబోధన విధానంలో మార్పు రావాలి

హైదరాబాద్ , అక్టోబర్ 14:విద్యాబోధన విధానంలో మార్పు రావాల్సి ఉన్నదని, అప్పుడే జ్ఞాన సముపార్జన జరుగుతుందని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వీకే సింగ్ అన్నారు. ఆన్‌లైన్ విద్యావిధానంలో నూతనంగా ప్రవేశపెట్టిన యాక్టివ్ టీచింగ్.. యాక్టివ్ లెర్నింగ్ (ఏటీఏఎల్) తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలీసు పరీక్షల్లో అగ్రస్థానంలో నిలువాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుకుంటారని, కాని ఆ దిశగా విద్యాబోధన జరుగడం లేదన్నారు. పిల్లలకు కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యూహాత్మక అభ్యాసం, ఒత్తిడి లేని విద్యా నేర్పించడం లాంటి అంశాలపై పాలక ప్రభుత్వాలు, విద్యాశాఖ దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో డి. శ్రీకాంత్, డాక్టర్ పీకే శర్మ, అశోక్ సింగ్, ఎల్ఎన్ పృష్టి పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఇ రంగ అభివృద్ధికి సమిష్టి కృషి జరగాలి:శ్రీ నారాయణ్ రాణే మాసమే పిలుపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 14:దేశంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్ఎంఇ) రంగ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని కేంద్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి శ్రీ నారాయణ్ రాణే అన్నారు. ఎంఎస్ఎంఇ రంగంలో ఉత్పత్తి పెరిగేలా చూడడానికి చర్యలు తీసుకోవాలని శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.ఎంఎస్ఎంఇ పనితీరు మెరుగు పడేలా చూడడానికి మంత్రిత్వ శాఖకు చెందిన అన్ని విభాగాలు సమిష్టిగా పనిచేయాలని ఆయన సూచించారు. ఎంఎస్ఎంఇ రంగం అభివృద్ధి సాధించేలా నిధులను ఖర్చు చేయాలని మంత్రి అన్నారు. ఎంఎస్ఎంఇ రంగం అభివృద్ధి చెందితే ఎగుమతులు, దేశ జీడీపీ పెరుగుతాయని మంత్రి పేర్కొన్నారు.

తమ మధ్య కుదిరిన ఒప్పందంపై ఢిల్లీలో ఈ రోజు ఎన్ఎస్ఐసి ఎన్ విసిఎఫ్ఎల్ ఎస్విఎల్ సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ శాఖ సహాయ మంత్రి శ్రీ భాను ప్రతాప్ సింగ్, మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ బీబీ స్వైన్, ఎన్ఎస్ఐసి సిఎండి శ్రీమతి అల్కా అరోరా, ఎస్ వి ఎల్ ఎండీ శ్రీ కే. సురేష్ పాల్గొన్నారు.

ఆత్మ నిర్భర్ భారత్ సాధన కోసం ఎంఎస్ఎంఇ ల అభివృద్ధికి చర్యలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎంఎస్ఎంఇ లు ఎదుర్కొంటున్న నిధుల సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తూ రంగంలో మినీ నవరత్న సంస్థగా గుర్తింపు పొందిన జాతీయ చిన్న పరిశ్రమల కార్పొరేషన్ లిమిటెడ్ కి అనుబంధంగా పనిచేసే విధంగా వెంచర్ క్యాపిటల్ ఫండ్ లిమిటెడ్ ను నెలకొల్పడం జరిగింది. 10,006 కోట్ల రూపాయలతో వెంచర్ క్యాపిటల్ ఫండ్ లిమిటెడ్ లో సెల్ఫ్-రిలయెంట్ ఇండియా ఫండ్ ను ఏర్పాటు చేశారు. ఎంఎస్ఎంఇ ల అభివృద్ధికి అవసరమైన మూలధనాన్ని వాటాలు, రుణాల రూపంలో ఈ నిధి నుంచి నిధులను కేటాయించడం జరుగుతుంది. ఏఐఎఫ్ నిబంధనల ప్రకారం వీటిని విడుదల చేస్తారు. ఈ నిధులను ఎన్ఎస్ఐసి ద్వారా ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ అందిస్తుంది.

పెట్టుబడుల నిర్వహణ బాధ్యతను ఎస్ బి ఐ వెంచర్స్ లిమిటెడ్ కు అప్పగించడం జరిగింది. ఖైతాన్ అండ్ కంపెనీ న్యాయపరమైన అంశాలను పర్యవేక్షిస్తుంది. ఎస్ ఆర్ ఐ ఫండ్ ను రెండవ తరగతి ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధుల కింద పరిగణించాలని కోరుతూ ఎన్ వి సిఎఫ్ఎల్ దాఖలు చేసిన ప్రతిపాదనకు భారత సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ 2021 సెప్టెంబర్ ఒకటవ తేదీన ఆమోదం తెలిపింది.

పెట్టుబడులకు సంబంధించి ఎంఎస్ఎంఇ లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్ ఆర్ ఐ ఫండ్ పరిష్కరిస్తుంది. కార్పొరేటీకరణను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స

# దుర్గా మాత అమ్మవారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలి

## దుర్గామాత అమ్మవార్లను దర్శించుకున్న: రాజన్న ఆలయం మాజీ చైర్మన్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి): దుర్గా మాత అమ్మవారి ఆశీర్వాదంతో నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రాజన్న ఆలయ మాజీ చైర్మన్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.వేములవాడ పట్టణం లో మత్తడి పోచమ్మ అమ్మవార్లను అలాగే శాస్త్రి నగర్ లో నెలకొల్పిన దుర్గా మాత అమ్మవారిని గురువారం రాజన్న ఆలయ మాజీ చైర్మన్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరుణ్ తేజ చారి, కూరగాయల కొమురయ్య, సాయిని అంజయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, పోతుగంటి వెంకట్, మే0డే రాజు తదితరులు ఉన్నారు

# సర్పంచ్ స్వంత ఖర్చుతో డప్పు కళాకారులకు డ్రెస్ కోడ్ ల పంపిణీ

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో గ్రామసభ వేదిక పైన గ్రామం లోని డప్పు కళాకారులకు సర్పంచ్ ఊరడి రాంరెడ్డి స్వంత ఖర్చులతో బతుకమ్మ , దసరా సందర్భంగా 12 మందికి డ్రెస్( కోడ్ )లు అందచేయడం జరిగింది . ఈ సందర్భంగా సర్పంచులు ఉరి డి రాంరెడ్డి మాట్లాడుతూ వీళ్లందరికీ డ్రెస్ కోడ్ తీసుకున్న వారి కళ్లల్లో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందని కానీ ఎవరైనా మీ యొక్క పరిసరాల ప్రాంతాల్లో లేని వారు పండుగ జరుపుకోలేని వారు నిస్సహాయులు ఉన్నట్టయితే మీ స్థాయికి తగినట్లుగా వారికి బట్టలు కొన్ని ఇస్తే వారి కళ్లల్లో కూడా ఆనందం చూసినవారు అవుతారు వాళ్లు కూడా పండుగ జరుపుకునే వీలుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామిగౌడ్ ఉపసర్పంచ్ తాడెం శ్రీనివాస్ , వార్డు సభ్యులు బెజుగం మహేష్ , తునికి నర్సయ్య , తునికి కనుకరాజు , నడిగొట్ల స్వప్న హరికృష్ణ , తునికి నరేష్ , మాజీ సర్పంచ్ రేణుక కనుకయ్య , ఉపాధ్యాయులు వంకాయల లక్ష్మీరాజం , పార్వతి తిరుపతి , కత్తి కనుకయ్య , బెజుగం రాజేందర్ , దుర్గేష్ , శంకర్ , బాబు , అంగూరు లచ్చయ్య , రాములు , శ్రీనివాస్ , దేవరాజు తదితరులు పాల్గొన్నారు

# సోనీ ఏయ్!లో తారక్ మెహతా కా చోటా ఛష్మా కు స్వాగతం పలికేందుకు సిద్ధంకండి

హైదరాబాద్ , అక్టోబర్ 14:దయా ఆడే విచిత్రమైన గార్బా, జెటాలాల్ తెలియకుండా చేసే తప్పులు, తాపూ చేసే ప్రాంక్స్, బాపూజీ తిట్లు, నవ్వులతో సందాలు పూయించే గోకుల్‌ధామ్ సొసైటీ ఇవన్నీ కూడా తారక్ మెహతా కా చోటా ఛష్మా సీజన్ 2తో మిమ్మల్ని అలరించబో తున్నాయి. ఉల్లాసం, ఉత్సాహం నింపే సాహసాలు యువ ప్రేక్షకు లను మైమరపించడం ఖాయం. అక్టోబర్ 18 నుంచి ప్రారంభం కానున్న ఈ సీరియల్‌ను సోమవారం నుంచి శుక్రవారం వరకు మధ్యాహ్నం 12 గంటలకు చూడవచ్చు. సీజన్ 2లో ప్రతీ ఎపిసోడ్‌లో పిల్లలు మెచ్చిన గడా కుటుంబం చేసే సరికొత్త సాహస విన్యాసాలతో పాటు గోకుల్‌ధామ్ సొసైటీలోని బ్యూటీఫుల్ బబిత, మిస్టర్ అయ్యర్, పొపట్ లాల్, బిల్లింగ్ సెక్రెటరీ బిడే, డాక్టర్ హాతీ, మిస్టర్ సోధిని చూడవచ్చు. గోకుల్‌ధామ్ సొసైటీ అంతా ఎడారి సఫారి, హ్యాంగ్ గ్లైడింగ్, రివర్ రాఫ్టింగ్‌కు వెళ్లి అక్కడ కొత్త సాహసాలు యువ ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తుతాయి.ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త షో ప్రారంభాన్ని పురస్కరించుకొని సోనీ ఏయ్! అక్టోబర్ 17 సాయంత్రం 4 గంటలకు వర్చువల్ వాచ్ పార్టీ ఏర్పాటు చేసింది.

# ఐరోపా నుండి స్వచ్ఛమైన పిండి: నాణ్యత, భద్రత మరియు నాణ్యత.



హైదరాబాద్ , అక్టోబర్ 14: "ఫ్యూర్ ఫ్లోర్ ఫ్రమ్ యూరప్" అనే ప్రచారాన్ని ప్రారంభించింది. మీరు పెళుసైన క్రస్ట్, లైట్ మరియు అవాస్తవిక పిజ్జాను కొరికినప్పుడు, అత్యంత లేత తాజా పాస్తాని ఫోర్క్ చేసినప్పుడు, ఇట్టే కరిగిపోయే పేస్ట్రీలతో మిమ్మల్ని మీరు మైమరచిపోతారు, అద్భుతమైన సంతృప్తికరమైన రుచికరమైన శాండ్‌విచ్‌పై క్రస్టీ రొట్టె లేదా భోజనాన్ని తెరిచి, మీరు అత్యంత సంతృప్తిగా ఆనందిస్తారు: ఆహార పదార్థాలు యూరోపియన్ పిండితో చేసిన. స్థానిక వంటకాలు కూడా: మీరు యూరోపియన్ పిండిని ఉపయోగిస్తున్నప్పుడు మీ పరాఠాలు చాలా మృదువుగా మరియు పొరలు పొరలుగా ఉంటాయి. "ఫ్యూర్ ఫ్లోర్ ఫ్రమ్ యూరప్ " అనేది ఎంబఓఖం ద్వారా ప్రారంభించిన ప్రమోషన్ ప్రచారం – ఇటాలియన్ మిల్లింగ్ ఇండస్ట్రీ అసోసియేషన్–మరియు యూరోపియన్ కమిషన్ సహ–ఫైనాన్స్ మరియు భారతదేశంలోని నిపుణులు, అభిప్రాయ నాయకులు మరియు వినియోగదారులలో యూరోప్ మరియు ఇటలీ నుండి వచ్చిన పిండి యొక్క అత్యుత్తమ నాణ్యత మరియు విశిష్టత మరియు క్లాసిక్ ఇజ మరియు స్థానిక వంటకాలలో దాని బహుముఖ అనువర్తనాల గురించి అవగాహన పెంచే లక్ష్యంతో ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. "యూరోపియన్లు మరియు ముఖ్యంగా ఇటాలియన్లు, వారు అనుకున్న దాని ఎంచుకున్న పిండి రకానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు: ఉత్తమ పిండి ఉత్తమ వంటకాన్ని అందిస్తుంది." – ఇటాలోమోపా అధ్యక్షుడు సిల్వియో గ్రాస్సీ చెప్పారు. "యూరోపియన్లు మరియు ముఖ్యంగా ఇటాలియన్లు, ఒక కారణం కోసం వారు ఎంచుకున్న పిండి రకానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు: ఉత్తమ పిండి ఉత్తమ వంటకాన్ని చేస్తుంది." – ఇటాలోమోపా అధ్యక్షుడు సిల్వియో గ్రాస్సీ చెప్పారు. "ఉత్తమ ధాన్యాల ఎంపిక నుండి, వారసత్వం మరియు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క సాంప్రదాయ మార్గాల నైపుణ్య మిశ్రమం, యూరోపియన్ మరియు ఇటాలియన్ పిండి ఇజ కి అవసరమైన కఠినమైన నాణ్యత ప్రమాణాలకు కట్టుబడి ఉంటాయి, మీ వంటకాల కోసం మీకు అత్యధిక నాణ్యమైన ఉత్పత్తిని అందిస్తాయి" . భారతీయ మార్కెట్లో మెజారిటీ పిండి స్థానికంగా మిల్లింగ్ చేయబడి వదులుగా విక్రయించబడుతుండగా, యూరోప్ నుండి స్వచ్ఛమైన పిండి మరింత సురక్షితమైనది: సీల్, జాగ్రత్తగా మార్క్ చేయబడి, పొలం లోని మొక్కల వరకు తిరిగి కనుగొనవచ్చు. సీల్ చేయబడింది, జాగ్రత్తగా మార్క్ చేయబడింది దీనితో పొలంలోని మొక్కల వరకు తిరిగి వెతకవచ్చు. పిజ్జా విభాగం వేగంగా వృద్ధి చెందడంతో, గ్లూటెన్–ఫ్రీ, శాకాహారి మొదలైన కొత్త యాడ్–ఆన్‌లతో, యూరోప్ నుండి స్వచ్ఛమైన పిండి మంచి మార్కెట్ ఆమోదయోగ్యతను కలిగి ఉంటుందని మాకు నమ్మకం ఉంది. ఫుడ్ ప్రొఫెషనల్, చెఫ్, హోమ్ కుక్, ఒపీనియన్ లీడర్ లేదా మీకు రుచికరమైన ఆహారం తినడానికి ఇష్టమైతే, మేము మీ కోసం ఇక్కడ ఉన్నాము.


తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
సౌజన్యంతో
శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్
ఆహ్వానం
ప్రముఖ కవి, రచయిత
డా॥ అంబల్ల జనార్ధన్
రచించిన కవితా సంపుటి
"ముంబయి తీర తరంగాలు"
ఆవిష్కరణ మహోత్సవం
తేది : 019-10-2021 మంగళవారం సా॥ 6-00 గం॥లకు
వేదిక : రవీంద్రభారతి సమావేశ మందిరం, మొదటి అంతస్తు, హైదరాబాద్
ముఖ్య అతిథి : డా॥ మామిడి హరికృష్ణ
ఆవిష్కర్త : సంచాలకులు, తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ
సభాధ్యక్షులు : కళారత్న శ్రీ బిక్కి కృష్ణ
ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు, సీనియర్ పాత్రికేయులు
విశిష్ట అతిథి : డా॥ ఏనుగు నరసింహారెడ్డి
అదనపు జిల్లా అభికారి, మేడ్చల్
గౌరవ అతిథి : డా॥ నాళేశ్వరం శంకరం
ప్రముఖ సాహితీవేత్త
ఆత్మీయ అతిథి : శ్రీ వి.ఎస్. రాంబాబు
ఆకాశవాణి, విశ్రాంత సహాయ సంచాలకులు
ప్రత్యేక అతిథి : శ్రీ బేమనపెల్లి బిరోబ
తొలిప్రతి స్వీకర్త ముఖ్య సలహాదారులు, తెలంగాణ ఒబిసి ఫెడరేషన్
బండారుపల్లి రామచంద్రారావు
అధ్యక్షులు, మానస
రఘుత్రి
కార్యదర్శి, మానస
డా॥ లలిత వాణి
ఉపాధ్యక్షులు, మానస ఆర్ట్ థియేటర్స్
కోకా భవాని
సమావేశ కర్త


# 'కన్యా పూజ' నిర్వహించిన ఉత్తరాఖండ్ సీఎం

డెహ్రాడూన్, అక్టోబర్ 14:: ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కన్యా పూజ నిర్వహించారు. నవరాత్రులలో తొమ్మిదవ రోజైన నవమి సందర్భంగా గురువారం దీనిని చేపట్టారు. డెహ్రాడూన్‌లోని అధికార నివాసంలో సీఎం పుష్కర్ సింగ్ ధామి తన భార్యతో కలిసి పలువురు బాలికల కాళ్లు కడిగి వారికి పూజ చేశారు. అనంతరం వారికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

బీజేపీ పాలిత రాష్ట్రాలకు చెందిన కొందరు ముఖ్యమంత్రులు నవమి సందర్భంగా 'కన్యా పూజ' ఆనవాయితీని కొనసాగిస్తున్నారు.

# నూకపల్లిలో డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించిన : మంత్రి కొప్పుల

జగిత్యాల, అక్టోబర్ 14:జిల్లాలోని మల్యాల మండలంలో నూకపల్లి గ్రామశివారులో ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదల కోసం జీ+1 తరహాలో నిర్మించిన 65 డబుల్ బెడ్ రూం ఇండ్లను మంత్రి కొప్పుల ఈశ్వర్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించారు.

ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ..రాష్ట్రం అతి తక్కువ కాలంలోనే సీఎం కేసీఆర్ సమర్థవంతమైన పాలనతో గణనీయంగా అభివృద్ధి సాధించిందన్నారు. కరోనా పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి కొద్దిగా ఇబ్బందులు ఏర్పడినప్పటికి సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామన్నారు.

అలాగే రామాన్నపేట, పోతారం గ్రామాల లబ్ధిదారులకు సైతం డబుల్ ఇండ్లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గుగులోత్ రవి, జిల్లా పరిషత్ చైర్మన్ దావా వశంత, మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు దొంగల పట్ల అప్రమత్తం గా ఉండాలి

**-నేర చరిత్ర గల వారికీ రౌడీ షీటర్ల కు హెచ్చరిక**

**-ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవు.**

**-వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్**

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ ప్రజలకు దసరా పండుగ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ దసరా పండుగను అందరూ ఆనందం గా జరుపుకోవాలని, దసరా సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి నేర చరిత మరియు రౌడీ షీటర్ల మీద ప్రత్యేక నిఘా ఉంచాం అని, దసరా రోజు పాత గొడవలు మనసులో పెట్టుకుని ఏవైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడ్డ కఠిన చర్యలు తప్పవు అని జాగ్రత్త గా ఉండాలి అని, పండుగ సందర్భంగా ఇంటిల్లిపాది ఊరికి వెళితే ఇంట్లో విలువైన ఆభరణాలు, నగదు లేకుండా చూసుకోండి, మీ పక్కింటి వారికి కానీ పోలీస్ వారికి కానీ సమాచారం ఇచ్చి వెళ్ళండి,ప్రతీ ఒక్కరు పండుగను శాంతి యుతంగా ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

# మంత్రి కన్నబాబును అడ్డుకున్న వైసీపీ నేతలు

అమరావతి, అక్టోబర్ 14: తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో మంత్రి కన్నబాబుకు చేదు అనుభవం ఎదురైంది. రాయుడుపాలెంలో నచివాలయం ప్రారంభో త్సవం సందర్భంగా సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రిని అడ్డుకుని ఆందోళనకు దిగారు. కాపులకే మంత్రి పెద్దపీట వేస్తున్నారని నాయకులు, కార్యకర్తలు ఆరోపించారు. దేవదాయ శాఖ స్థలం విషయంలో న్యాయం చేయట్లేదని వైసీపీ బీసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ గెలుపునకు కృషిచేసిన బీసీలను పట్టించుకోవట్లేదని తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి కన్నబాబు.. గుడి స్థలం దేవదాయ శాఖ పరిధిలో ఉందని చెప్పారు.

# భక్తి భావనతోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే ముఠా గోపాల్

హైదరాబాద్ , అక్టోబర్ 14: భక్తి భావనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ భక్తి భావనను అలవరుచుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. దేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా భోలక్‌పూర్ డివిజన్‌లోని పద్మశాలీ కాలనీలో గల శ్రీ సంజీవ హనుమాన్ దేవాలయంలో టీఆర్ఎస్ భోలక్‌పూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్, సీనియర్ నాయకుడు బింగి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో చండీ హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ హోమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో ఉండాలని కోరుతూ దేవాలయంలో చండీ హోమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి సభీల్ అహ్మద్, మాజీ అధ్యక్షుడు మహ్మద్ అలీ, ఉపాధ్యక్షుడు ఏ. శంకర్ గౌడ్, బడుగు ప్రవీణ్‌కుమార్, ఆర్. శ్రీనివాస్, ఆనంద్ రాజ్, కృష్ణ, ఉమాకాంత్, వంగల సర్సింగరావు, ఆరీపోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వల్ప మార్పులతో దుర్గమ్మ తెప్పోత్సవం

అమరావతి, అక్టోబర్ 14:శ్రీశైలం డ్యామ్ నుంచి విద్యుదుత్పత్తి ద్వారా దిగువకు భారీగా నీటిని వదులుతున్నారు. దాంతో సాగర్‌కు వరద వస్తోంది. నాగార్జున సాగర్ అవుట్ ఫ్లో పెరగడంతో అక్కడి నుంచి ప్రకాశం బ్యారేజీకి కృష్ణమ్మ పరుగులిడ ంతోంది. కాగా, విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయంలో దసర వేడుకలు తెప్పోత్సవంతో ముగుస్తాయి. విజయ దశమి (దసరా) రోజున సాయంత్రం దుర్గామల్లేశ్వర స్వామివారు కృష్ణానదిలో విహరిస్తారు. విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు తుది అంకానికి చేరుకుంటున్నాయి. తొమ్మిదో రోజూ కనకదుర్గమ్మ మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం కృష్ణానదిలో నిర్వహించే తెప్పోత్సవంతో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి. అయితే, ప్రకాశం బ్యారేజీలో వరద ఎక్కువగా ఉన్నందున రేపు జరిగే తెప్పోత్సవంపై సందిగ్ధత నెలకొంది. ఈనేపథ్యంలో స్వల్ప మార్పులతో అమ్మవారి తెప్పోత్సవం నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు.

# మహా గౌరీ అలంకారంలో భక్తులకు దర్శనం

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గురువారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు మహాగౌరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమశంకర్ శర్మ అధ్వర్యంలో అర్చకులు ఉదయం శ్రీ రాజరాజేశ్వర దేవికి మహా అభ్యంగన స్నానం, మహాభిషేకం, లలితా సహస్రనామ సహిత చతుష్షష్టోపచార పూజ నిర్వహించారు. శ్రీ స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు నిర్వహించిన అనంతరం శ్రీదేవి భాగవత పురాణ ప్రవచనము స్వామివారి కళ్యాణ మండపంలో చేశారు. మహర్నవమి సందర్భంగా నాగిరెడ్డి మండపంలో చండీ హోమం, గాయత్రి హోమం, కలశ ఉద్వాసన, బలిహరణ అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. రాత్రి ధర్మగుండం లో తెప్పోత్సవ కార్యక్రమం జరుగుతుంది.

# రాచకొండ పోలీసుల బతుకమ్మ సంబురాలు

హైదరాబాద్ , అక్టోబర్ 14: రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని హెడ్ క్వార్టర్స్‌లో రాచకొండ పోలీసు ఉద్యోగుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ క్రమంలోనే ఆయుధ పూజా కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాచకొండ కమిషనర్ మహేష్ భగవత్ ఐపీయస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయుధాలకు, వాహనాలకు పూజ నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో రాచకొండ పోలీసు కమిషనర్ మహేశ్ భగవత్‌తోపాటు అడిషనల్ సీపీ సుధీర్ బాబు, మల్కాజ్‌గిరి డీసీపీ రక్షిత మూర్తి, ఎల్‌బి నగర్ డీసీపీ సన్‌ప్రీత్ సింగ్, యాదాద్రి డీసీపీ నారాయణ రెడ్డి, ఏడీసీపీలు, ఏసీపీలు, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బస్ స్టాప్ ను ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, అక్టోబర్ 14 నేటినిజం ప్రతినిధి): నిర్మల్ పట్టణం బస్ డిపో ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఖీఅ బస్ స్టాప్ ను గురువారం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. డిపో నాయకులు మహేందర్ రెడ్డి, పోశెట్టి, కిషన్, మంత్రికి పూల మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఖీఅ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు.

# కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్

కరీంనగర్ అక్టోబర్ 14:(నేటినిజం ప్రతినిధి): నవంబర్ 2న జరుగు హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో ఏర్పాటు చేయు కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆర్ వి కర్ణన్ , పోలీస్ కమిషనర్ వి. సత్యనారాయణ, ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ ముత్తు కృష్ణన్ శంకర్ నారాయణ, పోలీస్ అబ్జర్వర్ అనుపమ్ అగర్వాల్ లతో కలిసి పరిశీలించారు. కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం వారు పరిశీలించారు. అక్టోబర్ 30న జరిగే ఉప ఎన్నిక పోలింగ్ అనంతరం ఈవీఎంలు, వి వి ప్యాట్లు భద్ర పరచడంతో పాటు నవంబర్ 2వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కో సం కళాశాలలోని ఆడిటోరియం హాల్, తరగతి గదులు, ఇండోర్ స్టేడియంను వారు పరిశీలించారు. కౌంటింగ్ కు సంబంధించిన ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ కు సూచించారు. కౌంటింగ్ కోసం తగిన ఫర్నిచర్, సీసీ కెమెరాలు, బారికేడ్లు, షామియానాలు, లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల ముందు నుంచి జగిత్యాల వెళ్లే ప్రధాన రహదారిని కౌంటింగ్ రోజు ఒకవక్క మూసివేయాలని సూచించారు. కళాశాల ప్రాంగణంలోని మైదానాన్ని పరిశీలించారు

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, గరిమ అగర్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ మిట్టల్, కరీంనగర్ ఆర్డీఓ ఆనంద్ కుమార్, తహసిల్దార్లు , అధికారులు పాల్గొన్నారు.

# దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న టీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 14 (నేటినిజం ప్రతినిధి): కోనరావుపేట మండల కేంద్రంలో శ్రీదుర్గా మాత ఉత్సవ కమిటీ కోనరావుపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న తెరాస సీనియర్ నాయకులు , వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . తదనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.